# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine*

*from The Telugu Fine Arts Society, Inc.*



[redacted]

Non-Profit
Organization
Bulk Rate
U.S. Postage
PAID
[redacted]

JUNE 1990

Address Correction Requested

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

సంపుటి: 7 జూన్ 1990 సంపుటి: 6

## THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

తెలుగు కళాసమితి



**Board of Trustees 1990 & 1991**

*President*
Dr. M. P. Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
(201) 334-4586

*Vice President & Chairperson, Community Affairs*
Mr. Mahesh Saladi
(718) 956-9151

*Secretary*
Dr. K. V. Rao
47-07, Burling St
Flushing, NY 11355
(718) 886-4647

*Treasurer*
Mr. Krishna S. Vemuri
(201) 249-8468

**Committees**

*Annual Events*
Ms. Y. Srilata Rao
(201) 755-7512

*Membership Services*
Mr. Venkata N. Meka
(201) 947-0910

*Special Programs*
Dr. M. D. N. Rao
(201) 627-8245

*Philanthrophic Projects*
Mr. Munagala V. Ramana
(201) 888-9548

*Youth Activities*
Mr. Satya N. Jasti
(718) 672-1024

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
(201) 463-0376



We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi Weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.
-TFAS & TJ Committees.


## మా మాట :

ఆంధ్రదేశంలో కనీ వినీ ఎరుగని తుఫాను మే 8,9 తేదీలలో నెల్లూరు, కృష్ణ, ప్రకాశం, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, ఖమ్మం, విజయనగరం, విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాలలో విలయనృత్యం చేసి; వెయ్యి మందికి పైగా మృతులను చేసింది. ఐదులక్షలకు పైగా పశుసంపద, 500 మిలియన్ల డాలర్ల పైన పంటనష్టం, ఐదు లక్షల మందికి ఇండ్లనష్టం, 7 కోట్ల మందికి పైగా నిరాశ్రయులు, 4 వేల గ్రామాల నాశనం, విద్యుచ్ఛక్తి 75 శాతం పైగా విధ్వంసం, 100 మైళ్ళకు పైగా రైలు కట్టల నష్టం జరిగింది. ఈ విషయంలో విరాళాలను TANA CYCLONE RELIE FUND, P.O. Box 1827, TROY, MI 48098 కు పంపండి.

TANA యువజనుల కార్యక్రమం, EDWARDSVILLE, IL (NEAR ST. LOUIS, MO) లో JULY 6,7,8 తేదీన జరుగనున్నది. Registration to: ASWIN DUNDOO, 12010 TINDALL, ST. LOUIS, MO 63131 కు పంపండి. వివరములకు DR. SAMALA RAMAIAH, (217) 787-4512. PARTICIPATE IN LARGE NUMBERS.

KU RAO - JYOTHI RAO AWARD PRESENTATION TO DR. B. GOPAL REDDY ON JUNE 30, 1990 DETAILS ON P. 9. (కి.ర.)

అట్టమీది బొమ్మ : COVER DESIGN

నటరాజు
— నాన్సీ, విజయవాడ


1. మా మాట ........................ 2
2. కానుక ... కథ ... చింతకింద ప్రసాదరావు ........ 3
3. కరెంట్ ... గేయం ... తాతినేని తులసీ మోహన్ ........ 3
4. డా. బెజవాడ గోపాలరెడ్డిగారి అవార్డు ఫంక్షన్ కార్యక్రమం ..... 5
5. వనవిహార వివరాలు ........ 6
6. 20 Questions of the month ... K.V.Rao ..... 7
7. ప్రేమించిన మనిషి ... అవార్డు కథ ... ఉష ........ 9,10,11
8. ఆంధ్రజ్యోతి .. తెలుగు కళాసమితి కథల పోటీ ఫలితాలు ..... 11
9. గొప్పమనసు ... అవార్డు కథ .. వాసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి .. 13,14,15
10. అడ్జస్ట్‌మెంటు .. కథ ... కంజర్ల శ్రీకాంత్ ........ 13
11. సుఖం ... అవార్డు కథ ... దాసరి శిరీష ........ 15,16
12. Board of Trustees నుండి ........ 17
13. రాబోవు కార్యక్రమాలు ........ 17
14. వార్తలు ........ 17
15. రుబాయీలు ... గేయం ... తిరుమల శ్రీనివాసాచార్య ..... 19
16. విడిపోతున్న సంబంధాలు .. కథ .. విజయశ్రీ ........ 20,21
17. MATRIMONIALS ........ 23
18. నాయకుడి లేక .. గేయం .. సీయస్సీ మురళీ ........ 23
19. గుడిలో తీర్థం .. వ్యాసం .. కోట సుందరరామశర్మ ..... 25
20. శ్రీ అరవిందుల భావనలు .. విశ్వచైతన్యం .. వేమూరి SR శర్మ ..... 27
21. విగ్రహం .. కథ ... సి. ప్రభాకర రెడ్డి ........ 29
22. ఆశీర్వాదం .. గేయం .. డా॥ ఆర్వీయస్ సుందరం ..... 29
23. అమెరికా నవ్వులు .. జోక్సు ... చలపతి మానికొండ ..... 29
24. మూడు - ఆరు. కథ .. వసుంధర ........ 30
25. బానిసత్వాలు ... కథ .. త్రివిక్రమ నాగశర్మ వంతకుమారి ... 31
26. Application Form ........ 32
27. ప్రశ్నోత్తర విహారం ... ఉందవాలు రామమోహన్ ..... 33,34,35,36
28. శకునపక్షి ... కథ ... శ్రీ బొర్రా యజ్ఞనారాయణ ........ 37
29. ANSWERS TO 20 QUESTIONS ........ 38
30. Question of the Month ........ 38


## EDITORIAL COMMITTEE:

A new Editorial Committee is being formed in the next few weeks with broader representation to help Telugu Jyothi grow to new dimensions. We thank the past Editorial Committee for their outstanding service.

================================


## ADVERTISEMENT DONATIONS:

Inside Full Page: $300, Half Page: $175, Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


******************************************* ****


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

# కానుక

రమ తన బోయ్‌ఫ్రెండ్ గణపతిని కలుసుకొని "రేపు నా బర్త్‌డే! నీవు సాయంత్రం అయిదింటికల్లా ఫంక్షన్‌కి తప్పక రావాలి మర్చిపోవుగా!" అంది.

"మర్చిపోడమే! వచ్చేటప్పుడు నీకో మంచి కానుక కూడా తెస్తాను. అదేమిటో చెప్పుకో" అన్నాడు గణపతి.

"వూ...." కొంచెం సేపు ఆలోచించి "ఊహూఁ నువ్వే చెప్పుకో" అనేసింది రమ.

"రేపటికి నీకు ఎన్నో సంవత్సరం వస్తుందో అన్ని గులాబి పూలతో పుష్ప గుచ్ఛం తయారు చేయించి నీకు కానుకగా ఇస్తాను. ఎలాగుంది మన ఐడియా!" కొశ్చన్ మార్కు ముఖంపెట్టి గర్వంగా చూశాడు గణపతి రమవైపు.

"చాలా బాగుంది. ఇది నిజంగా కొత్త రకం కానుకే" ఎంతో సంతోషంతో పొంగిపోతూ అంది రమ.

తన ఇంటి దగ్గరేవున్న ఒక పూల కొట్టులో ఇరవై గులాబీలతో అందమైన చెండును తయారు చేసి రెడీగా వుంచమని ఆర్డరిచ్చేశాడు గణపతి.

కుర్రాడు చెండు కడుతుండగా ఆకొట్టు యజమానివచ్చి "అబ్బాయ్! ఆయన మనకు బాగా తెలిసినాయన. అప్పుడప్పుడూ పూలు పట్టుకెళ్తుంటారు. ఓ అయిదారు పూలు ఎక్కువేసి చెండు బాగాకట్టు' అన్నాడు. కుర్రాడు అలాగే చేశాడు.

* * *

మర్నాడు సాయంత్రం అయిదు గంటలకు గణపతి టిప్‌టాప్‌గా తయారై, అర్జెంటు పనొకటి తగలటం వల్ల టిప్‌టాప్‌గా తయారై పూలచెండును ఎంతో నాజూగ్గా పట్టుకొని ప్రేమ ఒలకబోస్తూ రమకు అందించి థ్యాంక్స్ చెప్పించుకొని సారీ చెప్పేసి అర్జెంటు పనికి చెక్కేశాడు.

గణపతి తీసుకురాబోయే కానుక గురించి విశేషంగా తన స్నేహితురాళ్ళకు పబ్లిసిటీ చేసిన రమ ఆ చెండు నుండి ఒక్కొక్క గులాబీ తీసి పళ్ళెంలో వేస్తూ గట్టిగా లెక్కబెడ్తోంది. స్నేహితురాళ్ళు ఆమెతో శృతి కలిపారు. ఒకటి....రెండు....మూడు..... ఇరవై ఆరుకువచ్చింది ఆ సంఖ్య. స్నేహితురాళ్ళందరూ ఘొల్లున నవ్వారు. రమ అవమానంతో కుంచించుకుపోయింది.

* * *

ఆ నాటి నుండి రమ తనతో ఎందుకు మాట్లాడడంలే ఇంతవరకూ అర్థం కాలేదు గణపతికి.

—చింతకింద ప్రసాదరావు

WE ARE #1 AND THE OLDEST GOLD DEALER IN TOWN

**JEWELS INDIA INC.**
**at Sam & Raj**
The Trendsetters in diamond & Gold jewelry

**24 KT. Bangles**
CHAINS & KARA BARS & COINS
**22 KT. Jewelry**
CORAL JADE PEARLS ETC.



Gold $20.00 oz over the London Closing Rates
All merchandise sold will even be guaranteed & approves in India by
**Jewels de paragon** Bangalore - 560 001

GOLD LINES
(718) 507-1222
(718) 507-1523

In case of any problem, just tell us and we will make good your loss even after you return from India.
We trust and respect your word why go somewhere else?
DO NOT SETTLE FOR LESS—BUT THE BEST

MAIL ORDERS ACCEPTED
Closed Tuesdays

**37-08 74th Street, Jackson Heights, NY 11372**




*While You Are in India Visit:*
**JEWELS DE PARAGON**
Diamond Merchants, Jewelers & Manufacturers
Ranthnam's Complex, 10/5 Kasturba Road
(Opp. Mahatma Gandhi Park) Bangalore-560 001
TEL: 577024 - 579636
JEWELRY PIONEERS IN U.S.A. & INDIA

## కరెంట్

కన్నె మనను
కరెంట్ లాంటిది
వలపనే వైరుగుండా
ప్రవహించి అది
మగవాడి జీవితంలో
వెలుగులూ నింపగలదు
వంచనకే "షాక్"తో
ఒక్కోసారి అది కన్నె
ప్రాణాలూ తీయగలదు

—తాతినేని తులసీమోహన్



అదింకా పూర్తిచెయ్యలేదంట-

*Discover the fashion advantage .....*



*Presenting exclusive, imported 22kt gold jewellry at competitive prices*





**Bangles, Sets, Jhumkas, Earings, Rings, ETC.**

*A new experience awaits you at....*

# GALAXY JEWELERS

**A-8, Newport Center Mall**
**30, Mall Drive West**
**Jersey City, NJ 07310**
**(201) 626-6200**

**34-33, 75th Street,**
**Jackson Heights,**
**NY 113722**
**(718) 429-5230**

We do repairs at nominal prices

Free steam cleaning for all customers

Flyer: CompuGrafix International
Mahesh (718) 446-9478

# TELUGU FINE ARTS SOCIETY, INC.

*in cooperation with*

## TELUGU LITERARY & CULTURAL ASSOCIATION

PRESENTS

MEMORABLE, MELODIOUS AND MOMENTOUS

## " SUMMER CELEBRATIONS "

*on the occasion of*

felicitating and presenting

**Dr.K V Rao & Jyothi Rao Award 1989**

to

## DR. BEZAWADA GOPALA REDDY

(A great TELUGU SCHOLAR and FREEDOM FIGHTER)

(Winner of Raja Lakshmi Foundation Award - 1989)

*through*

## Mr. Rajendra Kumar Rai

*(Consul General of India, New York)*

## on Saturday, June 30, 1990 at 3-00 p.m.

*at Francis Lewis School, 58-20 Utopia Pkway, Flushing, New York*

*(Corner of Long Island Expressway (Exit 25) & Utopia Parkway)*

***ADMISSION*** **PROGRAM** ***FREE ! ! !***

3.00 _ 4.00 PM * Informal GET TOGETHER with DR. REDDY
4.00 _ 4.05 PM * Welcome by the President
4.05 _ 4.20 PM * Classical recital on flute by
**DR. VEMURI DWARAKANATH**
4.20 _ 5.00 PM * Lite Music (Movie) by
**"GEETHANJALI"**
5.00 _ 5.45 PM * Felicitation & Presentation of award to
**DR. BEZAWADA GOPALA REDDY**
5.45 _ 6.00 PM * Intermission
6.00 _ 6.45 PM * Telugu comedy drama
*** CHANCE (!) ***
BY: M/S. Kalidindi Sanyasi Raju, Yadavalli Nageswara Rao,
Dama Venkaiah, Ram A Manchi, Mahesh,
Bharani Manam and Mahesh Saladi
6.45 _ 6.55 PM * Memento distribution
6.55 _ 7.00 PM * Vote of Thanks

**Master of Ceremonies: Mahesh Saladi**

*For further details & directions:*

Dr.Bhavaraju Murty (201) 994-4586; Mr. Krishna Polavarapu: (516) 627-8847
Mr.Satya N. Jasti (718) 672-1024; Dr. MDN Rao (201) 627-8245; Mr.Mahesh Saladi (718) 956-9151

MR. S.P. BALASUBRAHMANYAM [BALU] WILL BE THE SPECIAL INVITEE

# A SUMMER PICNIC

Organized by TLCA
in cooperation with TFAS

**Sunday, July 29, 1990, 10 am - 4 pm**

**TALLMAN STATE PARK, PARKHILL, NY**

Tennis, Basket Ball, Track, Swimming Pool, Sight Seeing etc.

Directions: George Washington Bridge to Palisades Parkway exit 4 to Rte. 9W North, Approximately 2 miles, Park is on the right.

## Come And Enjoy

Info: (201) 947-0910




ఆంధ్రప్రదేశ్ వరద బాధితులకు విశేషంగా, ధారాళంగా విరాళాలనిచ్చి ఆదుకొనండి! అభివృద్ధికి పాటుపడండి.


Rated "One of the Best" Indian Restaurants in New Jersey by the *New York Times* & "Very Good" by the *Star Ledger*

**CHAND PALACE**

**79 Washington Street (Rt. 24 W.) Morristown**

**539-7433**

FINE EXOTIC INDIAN CUISINE
A MAGICAL DINING EXPERIENCE
Featuring Seafood • Vegetarian • Meat Dishes
Prepared With Mild, Medium Or Hot Spices
Discover & Enjoy The Exotic New Flavors From Our Tandoor (Clay) Oven

Open For Dinner 7 Days
Open For Lunch Mon-Sat 11:30am - 2:30pm
We Arrange For Private Parties, Birthdays, Weddings
Full-Service On & Off-Premise Catering
Parties & Corporate Functions - All Occasions
Complete Take-Out Service




**50% OFF**
**Second Dinner of Equal or Lesser Value (Minimum 2 Dinners)**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Luncheon Check of $10 or More. Buffet Excluded**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

**$3 OFF**
**Any Take-Out Order of $10 or More**
With This Coupon • Limit One Per Table
Not To Be Combined With Other Offers
Expires 7-7-90

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF THE MONTH

K.V.Rao

In this forum, Telugu Jyothi publishes 20 interesting questions and provides answers elsewhere in this issue. Last month, we talked about fishes; and we'll continue about fishes. As the oldest of all vertebrates, fishes have inhabitated the earth for more than 440 mil years, while man (HOMO SAPIENS) is a mere infant of 40,000 years; yet man has prooved to be the greatest enemy of the creatures of the sea ! The annual world catch now amounts to a staggering 70 mil metric tons of fish.

Here are the questions : FISHES : PART 11

1. How many eggs does a fish lay at a time? Guess !
2. Do fishes have taste buds?
3. Are there any two headed fishes?
4. Which are the most venomous fish ?
5. Do you know any species of fish that carry eggs/babies in their mouths?
6. Do you know any species of fish that have roving eyes?
7. Why is catfish called so?
8. Which species of the fish are called 'bloodsuckers of the sea'?
9. Apart from sharks, which types of fishes are flesh eaters ?
10. What are sea wolves and why are they called so?
11. Which part of the world, is the natural habitat of electric eel?
12. How many species of fish live in fresh waters ?
13. Which is the longest-lived fish known?
14. What is the usual life-span of a goldfish?
15. Which fishes have the shortest life-span ?
16. Do any fishes have organs like hands ?
17. How many types of goldfishes are there?
18. Is there any freshwater shark ?
19. Can any species of fish survive in the deepest oceans ?
20. Most colorful and beautiful fishes belong to what group?

(Answers in page no 38

CONVIENIENT ONE STOP SHOPPING

VISIT Sugar Tree Plaza-Oak Tree Rd. Edison, N. J.
& FIND EVERYTHING YOU NEED FOR YOUR TRAVEL TO INDIA.

VIRANI JEWELER'S
WEDDING SETS • NECKLACES
BRACELETS • BANGLES •
CHAINS • RINGS • TOPS
24kt GOLD BARS, COINS,
BANGLES, KARAS & CHAINS
All our products are fully guaranteed!
548-4111

Jesal Sari
LATEST IN FASHION
SARIS
PUNJABIS
MENS SUITING
30%-50% off
ON SELECTED ITEMS
548-4110

EDISON APPLIANCES
House of 110/220 Volt Appliances
Digital Tape Conversion Lab.
PAL-NTSC-SECAM & Vice Versa
Special: $18.99 per Tape.
494-8040

DIRECTIONS: FROM N.J. TURNPIKE, RT 1&9 & RT 287 Go to Parkway, then get off on Exit 131 Right turn (Rt 27 South) > Traffic light, right turn > 1st light left>Pass Shop Rite traffic light, drive about 1/4 mile on right side, SUGAR TREE PLAZA

1692 Oak Tree Road Edison, NJ

# Dine in Elegance

We Extend This Invitation To Try

## THE FINEST INDIAN RESTAURANT

**Excellent Reviews & Recommendations**

**The New York Times**
**Asbury Park Press**
**Tri-Town News**

* Exotic Appetizers * Fresh Baked Breads * Soups

* Tandoori Specialities *

Vegetarian and Non-Vegetarian Cuisine
Catering For All Occasions & Full Take Out Service Available

Palace of India
Royal Indian Cuisine

Pine Valley Plaza, 76 Highway 34, Matawan/Old Bridge, NJ




**(201) 583-0500**

Open 7 Days, Lunch 11:30 AM - 2.30 PM
Dinner 5:00 PM - 10:00 PM, Weekdays & Sunday
Dinner 5:00 PM - 10.30 PM, Friday & Saturday

**$5.00 OFF**
**Any Dinner for 2**
Good Mon thru Fri.
Cannot be combined with any other offer.
Exp. 8/15/90

# ప్రేమించిన మనిషి

ఉష

ప్రేమ మనిషికి దైవత్వాన్ని ఇస్తుం దంటారు. అదే మోగానీ, చాలా సందర్భాలలో జీవితం ప్రేమ పత్ర హరితాన్ని పీల్చేసి, మనిషిని శుష్క పత్రంగా మిగిలిస్తుంది. ఆ ఎండుటాకు రాలిపోతే తప్ప అక్కడో తలిరాకు తలెత్తదు.

ఇందులో ప్రత్యేకించి ఎవరి ప్రకార్యమూ లేదు. ఏ కారణం చేతనయినా లేక ఎన్ని కారణాల చేతనయినా ప్రేమ చావడం మనిషి చావడం కన్నా విషాదకరం.

ప్రమోద ఉగాది తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) కథల పోటీలో రు. 1000 ప్రథమ బహుమతి పొందిన రచన

గత కొద్ది రోజులుగానా మనసేమీ బాగుండడం లేదు.

నేను మూడీగా వుండటాన్ని నా భార్య కనిపెట్టి అడిగినా సమాధానం యివ్వలేకపోయాను. కారణం — నా భార్య దృష్టిలో నా బాధ చాలా చిన్నది కావచ్చు అన్న స్పృహ.

కానీ కొన్ని విషయాలను ఎవరికీ చెప్పాలని గానీ, సానుభూతి పొందాలని గానీ అనిపించదు.

రెండు నెలల క్రితం నేను క్లినిక్‌లో వుండగా వచ్చాడతను. చాలా సామాన్యంగా వున్నాడు. తన పేరు రవి అనీ, అతని మిసెస్‌కి ఒంట్లో బాగుండటం లేదనీ, ట్రీట్‌మెంట్‌కి నా పేరు సజెస్ట్ చేసిందనీ చెప్పాడు. పేషెంట్ ఎక్కడని అడిగితే, తీసుకురాలేదనీ, ఆవిడ పేరు అరుణ అనీ చెప్పాడు. చివరగా 'మీ చిన్నప్పటి క్లాస్ మేట్ అరుణ' అని తేల్చాడు. క్లినిక్ మూసి, నా కారులో ఇద్దరం బయలుదేరి వెళ్ళాము. ఇల్లు చాలా సామాన్యంగా వుంది. పిల్లలెవరూ కనిపించలేదు. అరుణ నన్ను చూడగానే మంచం నుండీ లేవబోతే వద్దని వారించాను. చాలా చిక్కిపోయింది. ఒక కంప్లెయింటు కాదు చాలా చెప్పింది. అన్నీ విని నా హాస్పిటల్‌లో జాయిన్ చేయమని చెప్పి వచ్చేశాను.

చాలాకాలం తరువాత గతం నా కళ్ళముందు కదిలింది. కాలేజీలో చదివే రోజుల్లో అరుణని నేను ప్రేమించాను. ఇప్పటికీ ప్రేమిస్తూనే వున్నాను. అప్పట్లో నా ప్రేమ విషయం అరుణకి చెపితే నవ్వి నా మాటల్ని కొట్టిపారేసింది. "చైతన్యా, ఇద్దరు మనుషుల మధ్య వుండవలసింది కేవలం ప్రేమానురాగాలే కాదు, ఆకర్షణ వేరూ, ప్రేమ వేరూ! నేను నా జీవితంలో కనీసం ఒక్కసారైనా చిన్న కారు ఎక్కగలనో, లేదో గానీ, కారు లేందే అడుగుకదపని నీ లాంటి వ్యక్తిని ప్రేమిస్తానని ఎలా అనుకున్నావు?" అంటూ చాలా వేళాకోళంగా తీసేసింది. తరువాత నాకు మెడిసిన్‌లో సీటు వచ్చింది.

అరుణ బి.యిడి. చదివేంత వరకు మా మధ్య స్నేహపూర్వకంగా లెటర్స్ నడిచాయి. నా వాదనలతో తనేనాడూ ఏకీభవించలేదు. నాతో పెళ్ళికి యిష్టపడలేదు. ఫలితంగా లక్షాధికారి ఏకైక కూతురు కల్యాణితో నా వివాహం జరిగింది.

కల్యాణి ఒక కొరకరాని కొయ్య. దేనికీ హృదయంతో స్పందించదు. అనుభూతులు, ఆనందాలు ఇవేవీ తనలో కనపడవు. ఎప్పుడూ అతిశయమే. అందుకే తనతో నా జీవితం నిస్సారంగా మారి నా దృష్టి ఎప్పుడూ పేషెంట్ల మీదే వుండి, రోజులో చాలా భాగం క్లినిక్‌లోనే గడిపేయడం అలవాటయింది. నా పెళ్ళికి అరుణ రాలేదు. తరువాత నేను లెటర్స్ రాసినా సమాధానం లేదు. కారణం నేనూహించగలను. కానీ అరుణ గతంలో రాసిన ఉత్తరాలు నా దగ్గర యిప్పటికీ వున్నాయి. మనసు బాగుండనప్పుడు అవి చదువుతూ వుంటాను. ఆ శైలీ, భావుకతా నన్ను వోదారుస్తాయి. నిస్సార జీవితానికి తాత్కాలికంగానయినా ఉత్సాహాన్నిస్తాయి.

మళ్ళీ ఇప్పుడు అరుణని యీ స్థితిలో చూస్తానని నేననుకోలేదు. అరుణ భర్త రవి నాకంతగా నచ్చలేదు. అతని గురించి నాకేమీ తెలియకపోయినా అతని మీద నాకేర్పడిన అభిప్రాయం మారలేదు సరికదా మరింత బలపడే సంఘటన వారం తరువాత జరిగింది.

నా క్లినిక్‌లో చేరిన తరువాత అరుణకి అన్ని టెస్టులూ చేయించాను. లాభం లేదు. అరుణ ఎంతో కాలం బ్రతకదని తేలిపోయింది. నేను కూడా ఏమీ చెయ్యలేను. అది అరుణ భర్తకెలా చెప్పాలో తెలియడం లేదు. అయినా మద్రాసు తీసుకెళ్ళమని చెప్పాను.

ఆ రోజు పేషెంట్లందరూ వెళ్ళాక రవి నా దగ్గరకి వచ్చాడు. ఏమిటన్నట్టు చూశాను. "మీరు అపార్థం చేసుకోనంటే మీతో కొన్ని ముఖ్యమైన విషయాలు మాట్లాడతాను డాక్టర్" అంటూ నా అంగీకారం కోసం ఆగాడు. చెప్పమన్నట్లుగా తలవూపాను. ఎదురుగా కుర్చీలో కూర్చుని బల్లమీద పేపరు వెయిట్ చిన్నగా కదిలిస్తూ చెప్పాడు.

"డాక్టర్ గారూ! అరుణ వ్యక్తిత్వం చాలా గొప్పది. ఆవిడ బ్రతికితే నేను ఆనందించినంతగా మరెవరూ

ఆనందించరు. కానీ తను ఇక బ్రతకదన్న నిజం మీకూ తెలుసు, నాకూ తెలుసు. మీరు చెప్పినట్లుగా తనని మద్రాసు అపోలో హాస్పిటల్‌కి తీసుకొని వెళ్ళి ఏ ఏభై వేలో ఖర్చు పెడితే, తన 'స్పాన్ ఆఫ్ లైఫ్'ని మరో ఏడాదిపాటు పొడిగించవచ్చు. కానీ ఆ తరువాత మాత్రం ఏముంది? ఇప్పటి పరిస్థితే మళ్ళీ ఎదురవుతుంది. మీకు నా ఆర్థిక పరిస్థితి తెలియకపోవచ్చు. నాది అంతంత మాత్రపు స్థితి. పెళ్ళి కెదిగిన కూతురూ, ఉద్యోగం లేని కొడుకూ ప్రస్తుతం నా ముందున్న సమస్యలు. నేను రిటైర్ అయ్యాను. నా పెన్షను, గ్రాట్యుటీ అన్నీ కలిపి మేం వుండడానికి ఒక చిన్నయిల్లు కొనుక్కోగా యాభై వేలు బ్యాంకులో వుంది. కూతురి పెళ్ళి చెయ్యాలంటే కనీసం యాభై, అరవై వేలు కావాలి. ఈ రోజుల్లో ఉద్యోగం విషయం మీకు తెలుసుగా! గగన కుసుమమే! అరుణ కూడా రెండేళ్ళలో రిటైర్ అవుతుంది. 50 వేలు అరుణ వైద్యానికి ఖర్చు పెట్టి, కూతురి పెళ్ళి ఎలా చెయ్యను? అరుణ సర్వీసులో వుండగా చనిపోతే మా అబ్బాయికి జాబ్ గ్యారంటీ. నేను లంచం యివ్వనక్కర్లేదు. బ్యాంకులో డబ్బుతో కూతురి పెళ్ళి చేసెయ్యొచ్చు. ఈ రెండు సమస్యల పరిష్కారం కోసం అరుణని నిర్లక్ష్యం చెయ్యనా? లేక అరుణ ఏడాది బ్రతుకు కోసం నూరేళ్ళ జీవితాలు రెండింటినీ బలి తీసుకోనా? ఈ సమస్య మీతో ఎందుకు చర్చిస్తున్నానంటే, అరుణకి నచ్చిన వ్యక్తిగా మీ నిర్ణయం నేను తప్పక పాటిస్తాను. నన్నొక దుర్మార్గుడిగా కాకుండా, సమస్యలని పరిష్కరించవలసిన ఒక బాధ్యత గల మామూలు తండ్రిగా భావించి సలహా యిస్తారని ఆశిస్తాను'' అంటూ ముగించాడు.

నాకు నిజంగా మతిపోయినట్లయింది. డబ్బు జీవితాలతో ఇంత కఠినంగా ఆడుకుంటుందని నేనెప్పుడూ వూహించలేదు. నేను పెరిగిన వాతావరణం అటువంటిది! సమాధానం రేపు చెపుతానని పంపేశాను రవిని.

'అయ్యో! అరుణా!' అని మూలుగుతోంది మనసు. అరుణ — నా చిన్ననాటి నెచ్చెలి. ట్రీట్‌మెంట్ లేకుండా చావుకి వదిలెయ్యడమా? అరుణ ఏడాది బ్రతుకు కోసం వున్న డబ్బంతా ఖర్చు చేయించి ఆమె పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమా? నిజంగా నా ముందున్న సమస్య క్లిష్టమైనది. నా మనసు మొద్దుబారి పోయింది. సమస్యకి పరిష్కారం దొరకడం లేదు. పోనీ యాభై వేలు నేను ఖర్చు పెట్టి అరుణని మద్రాసు పంపితేనో? మరి, కొడుకు

తెలుగుకళాసమితి బహుమతి కార్టూను.



జాబ్ సంగతో? దానికి మరో అరలక్ష నేనే ఖర్చు పెడితే సరి! నా మనసు అరుణవైపు మొగ్గుతూంది. అలా చేసి అరుణని కొంతకాలమైనా బతికించమంటోంది. నిజమే! లక్ష నాకో లెక్కలోనిది కాదు. కానీ ... కానీ నా పిల్లలకీ, భార్యకీ యీ విషయం తెలిస్తే, ఆమెకూ, నాకూ ఎంతో కాలం నుంచీ సంబంధమున్నట్టు ప్రచారమవుతుంది. అది ఆమెకీ అవమానమే. నేను చేసిన సహాయాని కంటే ఆమె చెల్లించవలసిన మూల్యమే ఎక్కువవుతుంది. పరిష్కారం తేలలేదు. ఎప్పుడూ నిద్ర మాత్ర అవసరం రాని నాకు ఆ రాత్రి ఆ అవసరం వచ్చింది.






• • •

మామూలుగానే తెల్లవారింది. రవి వచ్చాడు. నేనూ చాలా మామూలుగానే అన్నాను — నా గొంతులో పచ్చి వెలక్కాయ అడ్డుపడలేదు — ''డిస్‌చార్జి చేస్తున్నాను. అరుణని ఇంటికి తీసుకు వెళ్ళండి. మద్రాసు వెళ్ళనక్కర్లేద''ని. ఇతర పేషెంట్ విషయంలో వాళ్ళ తాలూకు వాళ్ళకు చెప్పినట్టు చెప్పాను! రాత్రి 'నేను'కీ, పగలు 'నేను'కీ ఎంత తేడా! నేను నాకే ఆశ్చర్యం. రవి కళ్ళల్లో కనిపించిన కృతజ్ఞతకి నేను అర్హుడినేనా? జోకొట్టి నిద్రపుచ్చాననుకున్న మనసు లేచి వేసిన ప్రశ్న అది.

నెల రోజులు గడిచిపోయాయి. ఆ రోజు టపాలో ఒక కవరు వచ్చింది. అడ్రస్ చూడగానే గుర్తుపట్టాను. అరుణ వ్రాసిందది. విప్పాను.

( మిగతా వచ్చేనెలలో ) ||

(ప్రేమించిన మనిషి, ముగింపు)

# నా చైతన్యా!

/నాయిా లెటర్

నీకందే సరికి నేనీ లోకం నుండీ శాశ్వతంగా నిష్క్రమిస్తాను. నేను బ్రతకనని నాకూ తెలుసు. ప్రేమ గొప్పదా? బాంధవ్యం గొప్పదా? అని ప్రశ్నించుకుంటే రెండూ గొప్పవి కావని రుజువయ్యాయి.

నీ పెళ్ళికి ఆరు నెలల ముందు మీ నాన్నగారు నేను చదువుతున్న బి.యిడి. కాలేజీకి వచ్చారు. ఎందుకొచ్చారని? నిన్ను నా ఆకర్షణ బారి నుండి తప్పించడానికి! నేనేమీ ఆశ్చర్యపడలేదు. జీవితంలో ప్రతి అడుగులోనూ రాజీ పడడం అలవాటైన నాకు ఆ సంఘటన కొద్దిగా నవ్వునే కలిగించింది. ప్రతి తండ్రీ కొడుక్కి నచ్చచెప్పుకోడం మాని, కొడుకు ప్రేమించిన అమ్మాయి వైపు నుండీ నరుక్కు రావడం తెలిసిందే కదా! మీ నాన్నగారికి అనుకూలంగానే సమాధానం యిచ్చాను. కానీ నిజానికి నేను అప్పటికే నీ ప్రేమలో తడిసిపోయాను చైతన్యా! నన్ను నమ్మగలవా? డాక్టర్ డిగ్రీ వచ్చాక కూడా నువ్వు నన్ను ప్రేమిస్తూనే వుంటే తప్పక నిన్ను పెళ్ళి చేసుకుందామని అనుకున్న నేను, మీ నాన్నగారి మాటలతో ఆ ఆలోచన విరమించుకున్నాను. అంటే, నిన్ను ప్రేమించడం విరమించుకున్నానని కాదు. పేదవాళ్ళకి ప్రేమించే అర్హత లేదేమో? చైతన్యా, ప్రేమించిన వ్యక్తిని వదులుకోడం, అందునా ఆడదానికి ఎంత కష్టమో నీకు తెలియదు. త్యాగం అని నా మనసుని సరిపెట్టుకున్నానో, లేక,సమాజ పరిస్థితి అని సర్దుకున్నానో నాకే తెలియదు.

కానీ, మొన్న నువ్వూ, రవీ మాట్లాడుకున్న సంభాషణ విన్నాను చైతన్యా!

నిజానికి నా భర్త వాస్తవికతకి దగ్గరగా వెళ్ళి ఆలోచించానని అనుకున్నాడు. నువ్వు పరువు గురించి ఆలోచించి వెనుకంజవేశావు. నా జీవితంలో ఇంతకన్నా ఎదురుదెబ్బ మరొకటి వుంటుందని నేను అనుకోను. నేను ప్రేమించిన మనిషి వ్యక్తిత్వం ఇంత అల్పమైనదా? ఇది నా వూహా కందని విషయం. ఇది ముందే వూహించి వుంటే నా మనసు ఇంత క్షోభకి గురయ్యేది కాదేమో!

బాధ్యత కన్నా బాంధవ్యం గొప్పదని రవి వూహిస్తాడని నేను ఆశపడలేదు. అతని గురించి నేనేనాడూ ఎక్కువగా అంచనా వెయ్యలేదనుకో. కానీ, పరువు కన్నా ప్రేమ గొప్పదన్న ఆలోచన నీకెందుకు రాలేదు చైతన్యా? నువ్వూ రవిలాగే ఎలా ఆలోచించగలిగావు? ఇప్పటివరకూ అనుభవించిన శారీరక క్షోభకన్నా చివరి రోజుల్లో నువ్వు కలిగించిన మానసిక క్షోభకి నేను ఎక్కువ వ్యధ చెందాను చైతన్యా! అయినా నేను నిన్ను ప్రేమిస్తూనే వున్నాను. ఇది నిజం!

ఆనాడు మీ నాన్న నన్ను గాయపరిచినా నిన్ను ప్రేమించడం మానలేకపోయాను. ఈనాడు స్వయంగా నువ్వే గాయపరచినా నిన్ను ప్రేమిస్తూనే వున్నాను. గాయపరచినవాడ్ని కూడా ప్రేమిస్తున్న నేను సగటు ఆడదాన్ని కదూ?

అరుణ

*

ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక

## తెలుగు కళాసమితి, న్యూజెర్సీ

## కథలు, కార్టూన్ల పోటీ ఫలితాలు

మామూలుగానే ఈసారి పోటీకి కూడా పెద్ద సంఖ్యలో కథలు వచ్చాయి. వచ్చిన కథల నుంచీ ఈ క్రింది మూడు కథలను వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు యోగ్యమైనవిగా ఎంపిక చేశాము.

**రూ. 1000 మొదటి బహుమతి**

**ప్రేమించిన మనిషి — ఉష**

**రూ. 700 రెండవ బహుమతి**

**గొప్పమనసు — వాసిపల్లె వెంకట సుబ్బారెడ్డి**

**రూ. 400 మూడవ బహుమతి**

**సుఖం — దాసరి శిరీష**

రు. 300, బహుమతి కథలు

1. నైట్ డ్యూటీ — డాక్టర్ వి.చంద్రశేఖర్ (గుంటూరు)
2. మనిషితనం (ఔన్నత్యం) —ఎ.వి.జి.ఎస్.మూర్తి (చీరాల)
3. శేషప్రశ్న —పి.సుబ్బలక్ష్మి (విశాఖపట్నం)
4. పడవ విడిచిన రేవులు —రాజ్యలక్ష్మి కె. (విశాఖపట్నం)
5. ఆ...డపిల్ల —వాలి హిరణ్మయీదేవి (హైదరాబాద్)
6. తుఫాను —కొండా కుసుమకుమారి (మచిలీపట్నం)

రు. 150 బహుమతి కథలు

1. చిన్న చేపలు —స్వామి (అనంతపురం)
2. ఆత్మీయత —జి.సత్యం (మాళ్యారుపేట)
3. పంత —ఎం.అన్నపూర్ణ (కలికిరి)
4. పాదాభివందనం —ముదిగొండ కౌముది (సికింద్రాబాద్)
5. సగటు మనుషులు —వై.శ్రీనివాసులు (నంద్యాల)
6. కర్ఫ్యూ —ఉపద్రష్ట సాయి (మద్రాసు)

ఇవికాక, సాధారణ ప్రచురణకు మరి 13 కథలను ఎంపిక చేశాము. ఈ విషయం ఆయా రచయితలకు తెలియచేస్తాం.

—ఎడిటర్

బహుమతి పొందిన కథా రచయితలకూ, ఎంపిక చేసిన జాబితా కథల రచయితలకూ పారితోషికాన్ని న్యూజెర్సీ తెలుగు కళాసమితివారు అందచేస్తారు. ఎంపిక చేసిన కార్టూన్లను కూడా ప్రచురించి, వారికి ప్రకటించిన పారితోషికం అందేలా చూస్తాము. ముందుగా ప్రకటించినట్లు సాధారణ ప్రచురణకు తీసుకున్నవిగాక మిగిలిన కథలు, తెలుగు కళాసమితివారి 'తెలుగు జ్యోతి' పత్రికలో పునర్ముద్రణ అవుతాయి.

బహుమతి పొందినవారికి, జాబితాలో చేరినవారికి అభినందనమూ, పోటీలో పాల్గొన్నవారికి అభినందనాలను తెలియచేస్తున్నాము. — ఎడిటర్

ఆంధ్రజ్యోతి.

కార్టూన్ల పోటీలో రు.75 బహుమతి పొందిన కార్టూన్లు

1) 'తన్నీరు' - బాపట్ల
2) కాటూరి - మాతక్కి
3) ఎస్.ఎ.రమేష్ - విశాఖపట్నం
4) వెంకట్ - వరగాని
5) నాగేంద్ర - విజయవాడ
6) ఎమ్మెస్సార్ - భువనగిరి
7) గోపాలకృష్ణ - పెనుగొండ
8) సురేష్ హెచ్.ఎస్. - మాళ్యారుపేట

1990 ఉగాది కథలపోటీకి ఎన్నో కథలు వచ్చినాయని శ్రీ లోటుకూర్ రఘు గారన్నారు. ఈ కథలకు, కార్టూనులకు ఈ సారి మన సంఘ సభ్యులు, కథారచయితలు, శ్రీ సీయస్సె మురళి, శ్రీమతి స్వర్ణ చందగి గారలు మొత్తం బహుమతులకి విరాళం యిచ్చిన మాకు విదితమ. వారికి మరోసారి మా యొక్క తరఫున కృతజ్ఞతల వందనలు చేస్తున్నాం.

— సంపాదకవర్గం
తెలుగు జ్యోతి.



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES

## (T.I.P.S)

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654
(201) 463-0876

Seminars on Taxes, Insurance & Pension Topics
CALL FOR CONVENIENT LOCATIONS

**COMPARE:** WITH U.S. Life, Metropolitan, Prudential, N.Y. Life, Equitable, MONY, Travelers, John Hancock, etc.

**Level premium (does not go up) cash value insurance**—Insurance offered by Northwestern Mutual Life Insurance Co. Home office: Milwaukee, Wis.

**Rated #1 in Low Cost** by A.M. Best's actual 20 year surrender cost index.

**NOTICE: This is not a Universal life product—we *do not* recommend Universal life products.**

| EOL Plan Age | Insurance Amount | Premium | 10th Year Cash Value* | 20th Year Cash Value* |
|---|---|---|---|---|
| 30 | $100,000 | $ 741 | $ 7,774 | $ 29,951 |
| 35 | 100,000 | 893 | 9,355 | 35,422 |
| 40 | 100,000 | 1,094 | 11,270 | 41,857 |
| 45 | 100,000 | 1,357 | 13,638 | 49,272 |
| 50 | 100,000 | 1,709 | 17,183 | 59,802 |
| 53 | 100,000 | 1,979 | 19,716 | 67,237 |
| 55 | 100,000 | 2,189 | 21,661 | 72,897 |
| 60 | 100,000 | 2,856 | 27,484 | 89,470 |
| 65 | 100,000 | 3,805 | 36,012 | 112,320 |

*Includes dividends which reflect current claim, expense, and investment experience and are not guarantees of future results.

## NEW FIVE PAYMENT PLANS

**Insurance Amount $100,000** ACL Plan

| Age | Premium | Age | Premium |
|---|---|---|---|
| 35 | 1,336 | 50 | 3,120 |
| 40 | 1,750 | 55 | 4,158 |
| 45 | 2,332 | 60 | 5,477 |

**WE HAVE PLANS WITH EVEN LOWER PREMIUMS—CALL FOR RATES**

**If you can find a truly less expensive policy we wil' refund your premiums. Ask for details.**

**Northwestern Mutual Life®**

The Quiet Company.® Where actions speak louder than words.

# గొప్ప మనసు

## – వాసిపల్లె వెంకట సుబ్బారెడ్డి

అది సువిశాలమైన చింత తోపు.

మిట్ట మధ్యాహ్నవేళ చుట్టు ప్రక్కల పొలాల్లో పనీపాటా చేసుకునే కూలీలు చెట్ల నీడలో కూర్చుని విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఎండ దెబ్బకు తాళలేక మేక పిల్లలు చెట్ల క్రిందకు పరుగులు తీస్తున్నాయి. ఆ తోపు మధ్యలో శాఖోప శాఖలుగా విస్తరించిన ఓ పెద్ద చింత మాను క్రింద దిగిన సంచార జాతుల వారి కుటుంబాల వారు పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు.

అంతవరకూ ఆ చెట్ల నీడన కూర్చుని-రుబ్బు రోళ్ళనూ, తిరగళ్ళనూ దీక్షగా చెక్కుతున్న సత్తెయ్య, ఆయన కుమారులూ తిండి తినడానికి ప్రక్కనే వున్న తమ గుడిసెలలోకి వెళ్ళారు.

అప్పుడే ఒక వ్యక్తి గబగబా అక్కడికి వచ్చాడు. వారి గుడిసెల ముందు నుంచొని "సత్తెయ్యా!" అని బిగ్గరగా కేక పెట్టాడు. ఆ పిలుపుకు "అయ్యా!" అంటూ సత్తెయ్య కంచం ముందు నుంచి లేచి బయటికి వచ్చాడు కలవర పడుతూ.

"ఈ తోపును మల్లయ్యగారు కొనేశారు. రేప్పొద్దున్నే ఆయన మనుషులు వచ్చి తోపును నరకడం మొదలు పెడతారు. అందుకనీ తెల్లారేసరికల్లా మీ గుడిసెలన్నీ కాళీ చేయించాలని అయ్యగారు చెప్పమన్నారు. కాబట్టే, మీరు యామాత్రం ఆలస్యం చెయ్యకుండా గుడిసెలను కాళీ చేసెయ్యండి!" అని, సత్తెయ్య జవాబుకు ఏమాత్రం ఎదురుచూడకుండా గిరుక్కున వెనుదిరిగి వెళ్ళిపోయాడు.

సత్తెయ్యకు కళ్ళు గిర్రున తిరిగాయి. ఇది కలా, నిజమా! బోధ పడటం లేదు. అంతా అగమ్య గోచరంగా వుంది.

దానికి కారణం అది ధర్మ తోపు. ఎప్పుడో-ఎవరో, ధర్మాత్ములు పరోపకార బుద్ధితో విశాలమైన ఆ చింత తోపును పెంచి, ప్రజలకు వదిలిపెట్టి వెళ్ళారు. చింత చిగురు మొదలుకుని పిందెల్నీ, కాయల వరకూ యధేచ్ఛగా బీదా బిక్కీ ఎవరికి అవసరమైనవి వారు కోసుకుని వెడుతూ వుంటారు. కానీ ఎవరు కూడా కొమ్మలు నరకడం లాంటి దుర్మార్గపు పనులు చెయ్యరు. అది అక్కడి నియమం.

ఇప్పుడు కాలం మారింది. ఆ గ్రామం మండలం అయింది. ఇళ్ళ స్థలాలకు గిరాకీ విపరీతంగా పెరిగిపోయింది. అప్పుడే మల్లయ్య అనే షావుకారు దృష్టి ఆ తోపుమీద పడింది. వెంటనే అతను పట్నం ప్రయాణమై వెళ్ళాడు. ఎక్కడో వున్న ఆ తోపుకు సంబంధించిన పట్టాదారుల వారసులను పట్టేశాడు. ఎలాగో వారిని ఒప్పించి మొత్తం తోపును కొనుగోలు చేసి తన పేర రిజిష్టరు చేయించుకొని మరీ వచ్చాడు.

తోపును నరికించెయ్యడం పూర్తి కాగానే ఇళ్ళ ప్లాట్లు వేసి ఆ స్థలాన్ని విక్రయిస్తే లక్షలకు లక్షలాదాయం వస్తుంది. అమాయకుడైన సత్తెయ్యకు ఇదంతా ఊహకందని విషయం.

సత్తెయ్య మంచి వయసులో వున్నప్పుడు భార్యతోటి ఆ ప్రాంతాలకు వచ్చాడు. ఆ తోపుకు సమీపంలోనున్న తిప్పను చూశాడు. అక్కడి గనులలో తన వృత్తికి అవసరమయ్యే ముడి రాయి పుష్కలంగా లభ్యమవుతుందని గుర్తించాడు. ఆ తోపు అటు తిప్పకూ, ఇటు గ్రామానికీ అందుబాటులో వున్నందువల్ల అక్కడే స్థిరనివాస మేర్పరచుకుని తన వృత్తిని కొనసాగిస్తూ వచ్చాడు.

నలుగురు బిడ్డలు కలిగిందీ ఆ తోపులోనే- వారు పెరిగి పెద్దవారైందీ ఆ తోపులోనే. వారికి భార్యలు వచ్చిన తర్వాత తలా ఒక గుడిసె వేసుకొని వేరు కాపురాలు పెట్టిందీ ఆ తోపులోనే. అలా వారికీ, ఆ తోపుకూ విడదీయరాని బంధం.

సత్తెయ్య కుమారులు కూడా తమ వృత్తిలో మంచి నైపుణ్యం గలవారయ్యారు. అది మెట్ట ప్రాంతం గాబట్టే అక్కడ రాతి రోళ్ళు, తిరగళ్ళకు మంచి గిరాకీ. కంకుల గుండ్లు దగ్గర నుండి చిన్న కల్వం వరకూ అన్నిట్నీ చక్కగా తయారు చేసి అమ్ముకుంటూ ప్రశాంతంగా జీవిస్తున్నారు.

అలాంటి వారి కీవార్త పిడుగుపాటే అయింది. ఇప్పటి కిప్పుడు గుడిసెల చుట్టూ ఎక్కడ పడితే అక్కడ ముడి రాళ్ళు చెల్లాచెదరుగా పడి వున్నాయి. కొన్ని పూర్తి రూపాన్ని సంతరించుకున్నవీ, కొన్ని సగం వరకూ మలిచినవీ, మరి కొన్ని ప్రారంభ దశలోనే వున్నవీ-ఇలా వివిధ రూపాలలో వున్నాయి. పాపం వారి ఆస్తి అంతా అదే కదా!

సత్తెయ్య దిగులుతో గుడిసె ముందు కూలబడి గత్యంతరమేమిటా అని ఆలోచించసాగాడు. ఆయన చుట్టూ నలుగురు కొడుకులు చేరి మొదట ఈ గండం నుండి గట్టెక్కే మార్గమేమిటా అని తర్కించనారంభించారు.

"అయ్యా! సరపంచుగారి పసువుల కొట్టాల నెనక చానా కాలీ జాగా వుందయ్యా! ఆయనగారి దగ్గరి కెల్లి అడిగి సూడరాదూ!" అన్నాడు పెద్దకొడుకు. మిగతా వారా సూచనను బలపరిచారు.

( వచ్చే సంచికలో

"నాన్నా, నాన్నా ఈ రోజు 'చిత్ర లహరి' వుంది. టీవీ పెట్టవూ!" అంటూ అడిగారు బాలు, రాజు చేస్తున్న హోం వర్క్ ప్రక్కన పెట్టి.

"సరే! పెడతాను గానీ టీవీ చూశాక మీ హోం వర్క్ పూర్తిచేయాలి!" అన్నాడు సుబ్బారావ్.

"సరే నాన్నా" తలూపారు ఇద్దరూ

టీవీ ఆన్ చేశాడు సుబ్బారావ్. తను కూడా కూచున్నాడు పిల్లల్తో పాటు.

టీవీలో ఏవో అడ్వర్టయిజ్‌మెంట్స్ వస్తున్నాయి. ఆసక్తితో చూస్తున్నారంతా. సుబ్బారావ్ కూడా.

ఓ అడ్వర్టయిజ్‌మెంట్ ఇలా వస్తోంది.

ఓ నడి వయస్కుడు మోటార్‌బైక్ స్టార్ట్ చేశాడు. అతని వెనుకే మరో యువతి కూర్చోవడంతో అతడు బైక్‌ని ముందుకి దూకించాడు. ఆమె జోక్స్ వేస్తున్నట్లుంది కాబోలు ఇద్దరూ నవ్వుకుంటున్నారు. ఆమె కట్టుకున్న చీర గాల్లోకి ఎగురుతోంది.

ఇది చీరల అడ్వర్టయిజ్‌మెంట్ ఏమో అనుకున్నాడు సుబ్బారావ్. కాని అలాంటి సూచనలేవీ కనబడడం లేదు.

## అడ్వర్టయిజ్‌మెంట్

అలా వాళ్ళిద్దరూ దూసుకువెళ్తున్నారు. ఆమె పైట గాల్లో ఎగురుతోంది. ఇద్దరూ ఓ గర్ల్స్ కాలేజి ముందాగారు. ఆమె దిగి టాటా చెప్పింది. బదులుగా అతడు చెయ్యూపి బైక్‌ని కదిలించాడు.

చూస్తున్న సుబ్బారావ్‌కి ఈ అడ్వర్టయిజ్‌మెంట్ ఏమిటో అర్థం కావడంలేదు.

ఆమె కాలేజీ లోపలికి వెళ్ళింది. ఆమె పైట మాటి మాటికీ భుజం మీంచి జారుతోంది. దాన్ని సర్దుకోన డానికి నానా అవస్థ పడుతోందామె. ఇంతలో ఆమె స్నేహితురాళ్ళు వచ్చి పలకరించారు. అంతా కలిసి వాళ్ళ క్లాస్ రూమ్స్ వైపుగా వెళ్తున్నారు కబుర్లు చెప్పుకుంటూ. మిగతా అమ్మాయిలంతా నవ్వుతూ, తుళ్ళుతూ మాట్లాడుతున్నారు. ఈ అమ్మాయి మాత్రం పైటను సర్దుకుంటూ నానా అవస్థా, ఇబ్బందీ పడుతోంది.

ఓ అమ్మాయి "నువ్వేమిటి అలా దిగులుగా వున్నావ్" అని అడిగింది.

"ఏం లేదే! నా పైట మాటి మాటికీ జారుతోంది!" మొహం మరీ ఇబ్బందిగా పెడుతూ అంది.

"ఎందుకూ, నువ్వు హన్‌మాన్ బ్రాండ్ గుండు సూది పెట్టుకోలేదా?" అడిగిందామె.

"హన్‌మాన్ బ్రాండ్ గుండుసూదా?" ప్రశ్నార్థకంగా చూసింది ఈ అమ్మాయి.

"అవును! మేమంతా ఎల్లప్పుడూ నాణ్యత, మన్నిక గల హన్‌మాన్ బ్రాండ్ గుండుసూదులనే, మా పైటలు జారిపోకుండా వాడతాం!" అన్నారు ఆ అమ్మాయిలంతా ఓ గుండుసూదిని చేతిలో పట్టుకుని నవ్వుతూ.

ఇప్పటివరకు తను చూసింది గుండుసూదుల అడ్వర్టయిజ్‌మెంటని తెలిసిన సుబ్బారావ్‌కి నవ్వాలో, ఏడవాలో తెలీలేదు.

— కొంజర్ల శ్రీకాంత్

మన జ్యోతి
కళా జ్యోతి

ఆ ముందరోజే సర్పంచ్‌గారికి జొన్న కంకులు తొక్కించుకోవడానికి అవసరమయ్యే పెద్ద కంకుల గుండును చక్కగా మలిచి యిచ్చారు. ఆ పరిచయముందిగా బట్టి సత్తెయ్య–"సరే, అడిగొస్తా!" అని సర్పంచ్‌గారి యింటికి వెళ్ళాడు. ఆయన నిద్ర నుండి లేచి ఫలహారం చేసి దర్శనమిచ్చేటప్పటికి సాయంత్రం నాలుగైంది. రెండు చేతులెత్తి నమస్కరించి, ఆయనకు తన గోడును విన్నవించుకున్నాడు సత్తెయ్య.

ఆయన పెదవి విరిచి "అబ్బే! వీలుపడదు సత్తెయ్యా! అక్కడ కోళ్ళ ఫారాలను వేయించాలని అనుకుంటున్నాం! లేకపోతే నీకు కాదనే దేముంది! చూడు! వెళ్ళి ఆ పాత మునసబు రామయ్యగారిని కలువు. ఆయన నాముల దొడ్లో కావలసినంత జాగా వుంది!" అని ఉచిత సలహా ఒకటి పారేశాడు!

సత్తెయ్య రామయ్యగారి వద్దకు పరుగు తీశాడు ఆశతో. ఆయన ఎప్పుడో తీసుకున్న పెద్ద రోలు ఖరీదు డబ్బును ఇప్పటికీ పూర్తిగా ఇవ్వలేదు. అయినా సత్తెయ్య ఆయన ఎదుటబడి నోరు విప్పి అడిగి ఎరుగడు. ఇలాంటి ఆపద సమయంలో సహాయ పడగలడనే విశ్వాసం తోటే వెళ్ళి ఆయనకు తన దుస్థితిని వివరించి ఆదుకొమ్మని ప్రాధేయపడ్డాడు.

రామయ్య అంతా విని తలను అడ్డంగా ఊపుతూ–

"అక్కడంతా బాగుచేసి సపోటా మొక్కలను నాటాలని అనుకున్నాం సత్తెయ్యా! ఆ...నీకు మాంచి ఉపాయం చెబుతా యిను–ఆ పాత కరణం కామయ్యగారున్నారు చూశావూ...ఎలాగైనా సరే ఆయన్ను బ్రతిమాలుకుని వాళ్ళ మామిడి తోపులో చేరండయ్యా! మీకక్కడ హాయిగా వుంటుంది" అని హితవు చెప్పాడు.

సత్తెకాలపు సత్తెయ్యకు ఇంకా ఆశ చావలేదు. ఆ కామయ్యగారి వద్దకూ పరుగుతీశాడు. ఆయనగారు ఇటీవలనే తన చిన్న కుమార్తె కోసరం ఓ తిరగలి, పెద్దల్లుడు కోసరం మందులు నూరుకునే ఓ కల్వం సత్తెయ్య వద్ద నుండి తెప్పించుకున్నాడు (ఉచితంగానే). ఆయన తన రాచ కార్యాలు పూర్తి చేసుకుని బయటికి వచ్చాక–సత్తెయ్య తనకు తాత్కాలికంగానైనా తోటలో ఆశ్రయం కల్పించమని వేడుకున్నాడు.

"అయ్యో! కుదరదు సత్తెయ్యా! చెట్ల మధ్య అంతా దున్నించి వేరుశనగ నిత్తాలని అనుకుంటున్నాను" అని కామయ్య గారు సెలవిచ్చారు. అయితే సలహా మాత్రం యివ్వలేదు.

అప్పటికి పొద్దుకొండలో పడింది. ఇక ఎవరిని అడిగినా లాభం లేదనుకుని సత్తెయ్య నిరాశా నిస్పృహలతో తన గుడిసెల వద్దకు చేరాడు. జరిగిందంతా కొడుకులకు చెప్పి–తలపట్టుకుని కూచున్నాడు.

సత్తెయ్య ఆ గ్రామంలో అందరికీ చిరపరిచితుడే! పదిమందికీ ఉపయోగపడే వాడే! కానీ, సమయానికి ఆయన్ను ఆదుకునే నాథుడే కరువయ్యాడు.

రాత్రయింది. పిల్లలేమైనా తిండి తిన్నారేమోగానీ పెద్దవాళ్ళెవరూ వచ్చి మంచి నీళ్ళు ముట్టలేదు. ఏం చెయ్యాలో తోచక తలా ఒకచోట కూలబడి విచారగ్రస్తులై వున్నారు.

ఉన్నట్టుండి సత్తెయ్య భార్య సత్తెమ్మ–

"అయ్యో! మన కుమ్మర జన్నన్నను కలుసుకోలేకపోయినావూ! ఆయనేదైనా ఉపాయం చెప్పనేమోగదా!" అని జ్ఞాపకం చేసింది.

"అవునవును. ఆయన కలిక చేస్తే బాగుండేది" అని కొడుకులన్నారు.

"అయ్యో! పొరపాటేరా!" అని సత్తెయ్య నొచ్చుకున్నాడు. ఎంచేతంటే మొదటి నుండి ఆ గ్రామంలో సత్తెయ్య కుటుంబానికి మిక్కిలి సన్నిహితుడు, ఆప్తుడు జన్నయ్య మాత్రమే. ఎప్పుడో సత్తెయ్య ఒక రోలునూ, తిరగలినీ చేసి జన్నయ్యకిచ్చాడు. పైకం తీసుకోలేదు. అంతే– అప్పటి నుండి నేటి వరకు గూడా సత్తెయ్య కుటుంబానికి అవసరమైన కుండలు, చట్లు, బానలు మొదలైన వాటిని జన్నయ్య ఉచితంగానే అందజేస్తున్నాడు. అంతేకాకుండా అప్పుడప్పుడు తోపులోకి వెళ్ళి వారి యోగక్షేమాలను విచారించి వస్తూ వుంటాడు.

అది స్ఫురించగానే సత్తెయ్యకు కొంచెం ధైర్యం కలిగింది. 'ఎప్పుడు తెల్లవారునా, ఎప్పుడు ఊళ్ళోకి వెళ్ళి జన్నయ్యను కలుద్దామా' అనే తలపులతో ఆ రాత్రి సత్తెయ్యకు నిద్రే పట్టలేదు. ఎప్పుడో తెల్లవారుఝామునకు అలా కన్నులు మూతపడ్డాయి.

"అయ్యో!" భార్య పిలుపుతో ఎగిరిపడి లేచి కూచున్నాడు సత్తెయ్య. ఆమె చేసైగతో అటు చూడమన్నది.

తెలుగు కళాసమితి
(న్యూజెర్సీ)
ప్రమోద ఉగాది
కథల పోటీలో
ద్వితీయ బహుమతి
రు. 700లు
పొందిన రచన



## గొప్ప మనసు - ముగింపు

అప్పటికి బాగా తెల్లవారింది. దాదాపు పాతిక మంది కూలీలు గొడ్డళ్ళను చేతబట్టి, తోపును అప్పుడే నరకడం ప్రారంభించి వున్నారు. చెట్ల మీద పక్షులు అటూ ఇటూ ఎగురుతూ హృదయ విదారకంగా అరుస్తున్నాయి. ఆ తోపులో దిగి వున్న సంచార జాతులవారు మూటా ముల్లె సర్దుకుని నరుగెత్తి పోతున్నారు. ఆ దృశ్యం చూడగానే సత్తెయ్య గుండె ఝల్లుమన్నది. మారు మాట్లాడకుండా ఎవరో తరుముతున్నట్లుగా ఊరి వైపుకు పరుగులు తియ్య సాగాడు.

సగం దూరం వెళ్ళేసరికల్లా ముందు జన్నయ్య నడుస్తూంటే వెనకాలే ఒంటెద్దు బండి రావడం కనుపించింది. (జన్నయ్యకు బండిలో కూర్చుని తోలే అలవాటు లేదు) సత్తెయ్య ఆనందంతో అటే చూస్తూ-

"బండి కాళీగా వుందే. మామూలుగా జన్నయ్య బండి నిండుగా కుండ లేసుకోని పల్లెల్లోకి పోతా వుంటాడు వాటిని అమ్ముకోడానికి. మరి కాళీ బండి వస్తా వుందాదేందబ్బా!" అని తర్కించుకుంటూ వుండగానే బండి సమీపించింది. జన్నయ్య సత్తెయ్యను చూస్తూనే-

"సత్తెయ్యా! మీ సంగతి రాత్రి పొద్దు బోయినాక నాకు తెలిసిందయ్యా! ఈ దరమ తోపు అమ్మకం జరిగి పోయిందనీ, తోపును నరికిపారేసి ఇండ్ల జాగాలకు అమ్ముకుం టారనీ యిన్నాను. రాత్రంతా మా ఇంట్లో మీ గురించిన ఆలోచనే సత్తెయ్యా! పాపం మీరు ఎప్పటి నుండో కడుపులో సల్ల కదలకుండా ఆడ పనిజేసుకుంటా బతుకు తుండిరాయె! ఇయ్యాల నెడ మీదికొచ్చి పడె! ఇప్పుడి కిప్పుడు ఉన్నట్టుండి వాల్లేడికి పోతారబ్బా అని బలే యిదయి పోయినం సత్తెయ్యా! సరే, మనమేం జేస్తం! జరిగేదాన్ని ఆపలేం గదా! అయన్నీ పెద్ద పెద్దోల్ల పనులు! సరే అది పోనీ- అదంతా దేవుడు సూసుకుంటాడు! ముందు మీరీ ఆపద నుండి గట్టెక్కాల గదా! అందుకే రాత్రి మేం ఒకటనుకున్నం. మొదటా మీరూ, మీ పిల్లాజెల్లా మా యింటికి వచ్చేసెయ్యండి! పాత కొట్టముంది సూడు ఆడున్న కుండ లన్నిట్నీ తీసిచ్చి కాళీ సేయించినా! ఇప్పటికిప్పుడు మీరు ఆడ వుడకేసుక తినొచ్చు. నిదానంగా మా ఆవం పెక్కన శానా కాళీ జాగా వుంది సూడూ ఆడ మీ గుడిసెలు యేసుకోవచ్చు. మనయి పెద్ద యాపమాన్లు రొండుండాయి గదా! ఆటి కింద కూకోని మీ పన్లు నీ ఆటంకం లేకుండా జేసుకోవచ్చు" జన్నయ్య చెప్పుకొని పోతున్నాడు.

సత్తెయ్య సంభ్రమాశ్చర్యాలలో మునిగి పోతున్నాడు. రాత్రి తానూ, తన భార్యా, కుమారులూ జన్నయ్యను గురించి తలపోసుకోవడం, తెల్లారే సరికి ఈయన తమ కొరకే బయలుదేరి వస్తూ వుండడం! ఇదంతా వాస్తవమేనా! సత్తెయ్య నమ్మలేక పోతున్నాడు.

'సరే! అయితే మరి ఈ బండెందుకు యేసకనే' అనుకుంటూ బండి వైపు దృష్టిని సారించాడు.

అది గ్రహించిన జన్నయ్య వెంటనే-

"ఒకటేసారి మీ సామాన్లు, బొచ్చెలు, బోరెలు బండ్లో యేసక పోదామని వస్తన్నా సత్తెయ్యా! మద్దేనేల నుండీ- మీ రోల్లు, రాల్లు, తిరగల్లూ అన్నిట్నీ ఆడికి సేరిపించే యారపాట్లు సేసేసుకుందాం!" అన్నాడు ఉత్సాహంగా.

సత్తెయ్యకు నోట మాట రావడం లేదు. కళ్ళ నుండీ ఆనందాశ్రువులు జలజల రాలసాగాయి. *

# సుఖం

దాసరి శిరీష

ప్రమోద ఉగాది-
కథల పోటీలో
రూ.400/-
తృతీయ బహుమతి
పొందిన రచన

తెలుగు కళాసమితి
న్యూజెర్సీ

ఈ మధ్య తరచుగా ఎదురింటి వైపు ఆసక్తిగా చూడడం శేషగిరికి ఓ ఇష్టమైన వ్యాపకంగా మారింది. ఆ కాస్సేపూ ఎడారిలో ఇంద్రధనస్సుని చూసి పరవశించిన వాడి లాగా తన్మయంగా చూస్తూ సంబరపడుతుంటాడు.

మంచం మీద భార్య నీరసంగా మూలిగే మూలుగులా అతని అద్భుత చిత్రాన్ని తొణికిన స్వప్నంగా మారుస్తాయి. కాఫీ సిప్ చేస్తూ జయ వైపు చూసి నిట్టూర్చాడు. ఇంకాస్త దూరంగా తల్లి పోటీగా మూలుగుతూ దోమలు తోలు కుంటూ గొణుక్కుంటూ మధ్య మధ్య గుర్తుకొచ్చిన వాళ్ళందర్నీ తిడుతోంది.

చాప మీద కూచుని బుద్ధిగా హోం వర్క్ చేసు కుంటున్న కొడుకుల్ని చూస్తుంటే వాత్సల్యం పెల్లుబికింది.

అమ్మాయి తర్వాత చాలా ఎడంతో పుట్టిన పిల్లలు. వీళ్ళకి సరయిన చదువులు చెప్పించి భవిష్యత్ చూపించే వరకూ తను ఆరోగ్యంగా వుండగలడా? అసలీ స్పీడ్ యుగంలో అంతవరకూ తన ప్రాణాలు నిలుస్తాయా! అనిపిస్తుంటూంది.

అమ్మాయి పెళ్ళి చేయడమే గొప్ప సాహసంలా ఘన కార్యంలా అయింది తన జీవితానికి. తన తల్లి దండ్రులకి తను ఒక్కడే కొడుకయినందుకూ, హఠాత్తుగా తండ్రి మర ణించినందుకూ ఈనాటి వరకూ ఆ బాధ్యతల బరువు తనని కృంగదీస్తూనే వుంది.

పాపం తన అర్థాంగి ... తనకి తోడు నీడగా నిలిచిన నేరానికి, వెట్టి చాకిరీకి అరిగిపోయి చాలా కాలం నించీ మంచాన్నాశ్రయించి ఒక రకంగా విశ్రాంతి తీసు కుంటోంది.

బలవంతంగా ఆ ఆలోచనలు తప్పించుకుని ఎదురింటి మేడ వైపుకి ఉత్సాహంగా చూశాడు. పూల గుత్తులతో రకరకాల మొక్కలు కనిపిస్తుంటాయి. అవేవో పేరు తెలియని పసుప్పచ్చపూల క్రీపర్ బాల్కనీ మీదకి పాకి కను విందు చేస్తోంది. ఈ అందాల మధ్య ఆమె... అటూ ఇటూ పచార్లు చేస్తూ కూచుంటూ, ఎటో చూస్తూ రకరకాల భంగిమల్లో తనలో నిద్రపోయిన సౌందర్య పిపాసను తట్టి లేపుతోంది.

ఈ మేడ కొనే వరకూ ఆమె బ్యాక్ గ్రౌండ్ ఎవరికీ తెలియదు. ఇప్పుడు తెలిశాక ఈ పేటలో జనాలు చెవులు కొరుక్కోవడం తప్ప ఏమీ చేయలేక పోతున్నారు. అర్ధ రాత్రి తర్వాత ఒకటి రెండు కార్లుగానీ స్కూటర్లుగానీ వచ్చి ఆగుతాయి. పగలంతా నిశ్శబ్దం. అసలక్కడేం జరుగుతుందో తెలియనంతటి ప్రశాంతత స్నిగ్ధత ఆ పరిసరాలలో వున్నాయి.

తనలో ఈ మధ్యనే ఓ వింత కోరిక మొదలయి పెరిగి మహావృక్షమయింది. అది దుర్లభమనిపించినా మనస్సు అదే కావాలంటోంది. ఈ మురికి జీవితంలో, ఈ గానుగెద్దు నడకలో ఒకే ఒక్కసారి జీవితాంతం తలుచుకోవడానికి చిత్రమైన ఉద్వేగ పూరితమైన ఆ అనుభవం కావాలని పిస్తోంది. నిన్న వచ్చిన ఎరియర్స్ ఆ కోరికని మరీ పెంచుతున్నాయి. అంతకు రెట్టింపు ఖర్చులున్నా సరే. పైగా ఆమె అందరానిదేం కాదు. కొంత ధైర్యం చేస్తే చాలు.

ఇక తాత్సారం చేసి లాభం లేదు. ఆమెతో ఎప్పా యింట్‌మెంట్ ఫిక్స్ చేసుకోవాల్సిందే. అసలు రేపెంతో అనుకుంటూ తల దువ్వుకుని చెప్పులు తొడుక్కుని గబగబా నడిచాడు. గేటు దగ్గర నౌఖరు అటకాయించలేదు. శేషగిరి కూడా ఇక్కడికి రాగలడా అన్నట్టు పైకి మెట్లెక్కుతున్న శేషగిరిని తెల్లబోతూ చూశాడు.

సిట్ అవుట్‌లో కూచుని ఆమె ఏదో పత్రిక చూస్తోంది. అడుగుల చప్పుడికి తలెత్తి ఆశ్చర్యంగా నవ్వింది.

ఏళ్ళ తరబడీ అలవాటయిన ఆఫీసు వీధుల్లో ఒక భాగంగా అప్రయత్నంగా చెయ్యి పైకి లేపి విష్ చేశాడు.

"మీరూ..."

"అదే మీ ఎదురిల్లే. ఆ పెంకుటిల్లు మాదే"

"కూచోండి" అంది.

కూర్చుని చుట్టూ చూశాడు. పక్కనే కుండీల్లో రంగు రంగుల గులాబీలు ఆమె కట్టుకున్న పింక్ కలర్ చీరతో పోటీ పడుతున్నట్టుగా తలలూపుతున్నాయి. శుభ్రమయిన పరిసరాలు. తనొకప్పుడు ఇల్లు ఎలా అందంగా శుభ్రంగా వుండాలని ఊహించేవాడో అచ్చు అలాగే వుంది. ఆమె అయితే ఊహించనంత అద్భుతంగా వుంది.

"చెప్పండి" అంది. ఆ మెత్తదనం నవ్వులోదా, స్వరంలోదా?

ఎంతకీ శేషగిరి నోట్లోంచి మాటలు రాకపోవడంతో విషయం చూచాయగా గ్రహించి మర్యాదగా నవ్వింది.

"ఏదయినా కేసా? మీ పై అధికారులతో ..." జీవితానుభవం ఆమెకి సూటిగా నిర్మొహమాటంగా మాట్లాడడం నేర్పింది.

శేషగిరి చిన్నబుచ్చుకున్నట్టుగా చూశాడు. "తన

వాలకం చూస్తే తనే అందుకు రాబోతున్నాడని అనిపించడం లేదా? అప్రయత్నంగా అతని చెయ్యి బట్ట తల మీదకి పోయింది. చిన్నగా దగ్గి, చిరునవ్వుతో అన్నాడు "మీరే షిఫ్ట్‌లో ఖాళీగా వుంటారో చెబితే... నే...నే..." చిరు చెమటల్లు పట్టాయి.

ఆమె తదేకంగా చూసింది. ముందు నవ్వొచ్చింది. ఆపుకుంది. ఆ తర్వాత జాలేసింది. రకరకాల మనుష్యుల వికృతమైన ప్రవర్తనలతో పరిచయమున్న ఆమెకి ఇదో పెద్ద విశేషంగా అనిపించలేదు.

"రేటు తెలుసా?" కొంటెగా అంది.

"ఫర్వాలేదు" ధీమాగా అనబోయి నమ్రతగా అన్నాడు. "సరే... రేటు ... రేపు చెబుతా. నిజానికి నాకు రేపు ఆఫ్... అయినా ఫర్వాలేదు. రేపు రాత్రి పన్నెండు తర్వాత రండి... నా పేరయినా తెలియదుగా మీకు? రజని నా పేరు" మళ్ళీ మెత్తగా నవ్వింది.

ఆమె ఒప్పుకున్నందుకు సంతోషంతో కూడిన మలకన భావమో కృతజ్ఞతో. తెలీని చూపుతో శేషగిరి లేచి నిలబడ్డాడు.

వెళ్ళి రమ్మన్నట్టు స్నేహంగా చేయి ఊపింది.

* * *

ఆ రోజంతా ఆఫీసులో శేషగిరి చాలా సంతోషంగా వున్నాడు. స్టాఫ్‌తో జోకులేశాడు.'ఎరియర్స్ ప్రభావంలే ఇది' అని అంతా అనుకున్నారు. సాయంత్రం కోసం ఉద్వేగంగా ఆరాటంగా చూస్తూ ఎలాగో కాలక్షేపం చేశాడు. ఇంటికొస్తూ దార్లో పిల్లలకి స్వీట్స్, భార్యకి వీవాసీసా తీసుకున్నాడు."ఇన్నినాళ్ళ దాంపత్యాన్ని మరచి పోయావా?" అని జయ గుచ్చి గుచ్చి అడుగుతున్నట్టుగా అనిపిస్తోంది.

ఇంటి దగ్గర కొచ్చేసరికల్లా పిల్లలు పరుగు పరుగున ఎదురొచ్చారు.

"నాన్నా మరే మరే ఆ మేడలో అంటీ"

"చెప్పండ్రా ఏం జరిగిందీ!"

"అమ్మ ... అమ్మేమో..." చిన్నాడు వగర్చాడు.

శేషగిరికి గుండె ఝల్లుమంది. "కొంపదీసి జయ అంతా కనిపెట్టలేదు గదా! అయినా దెబ్బలాడే ఓపిక లేదే ఆ మనిషికి?" అనుకున్నాడు.

"అది కాదునాన్నా అమ్మకి బాగా జ్వరమెక్కువయింది. ఆయాసపడిపోతోంది. అప్పుడు నేను ఎదురింటి ఆంటీ దగ్గరికెళ్ళి చెప్పాను. ఆమె వెంటనే ఆటో తెప్పించి హాస్పిటల్‌కి తీసికెళ్ళారు. అదిగదిగో వచ్చేస్తున్నారు" పెద్ద బ్బాయి మాటలు పూర్తవకుండానే ఆటో వచ్చి ఆగింది.

శేషగిరి ఖంగారుగా ఆటోలోంచి దిగుతున్న భార్య భుజం పట్టుకున్నాడు. ఒకవైపు శేషగిరీ, ఇంకో వైపు రజనీ పట్టుకోగా జయ భారంగా అడుగులేస్తూ వచ్చి మంచం మీద వాలింది. రజని 'ప్రిస్క్రిప్షన్' మందులు స్టూలు మీద పెట్టి శేషగిరికి వివరించి వెళ్ళి పోయింది.

రాత్రి పదయ్యాక శేషగిరి నిశ్శబ్దంగా ఎదురింటి మేడ మెట్లెక్కాడు. డిమ్ లైట్ వెలుతురులో ఆమె అటూ ఇటూ పచార్లు చేస్తోంది.

అడుగుల చప్పుడికి అతని వైపు చూసి "ఇంకా పన్నెండు కాలేదుగా?" అంది చిరునవ్వుతో.

శేషగిరి కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి. సమయానికి ఇటు వంటి సహాయం ఈ దౌర్భాగ్యుడికి ఎవరూ ఎప్పుడూ అందించలేదమ్మా. క్షమించు నన్ను. నువ్వు దేవతవి నిన్నా దృష్టితో చూస్తే నా కళ్ళు పోతాయి. మందులకీ వాటికీ ఎంతయిందో చెబితే..."

"తొందరేముందీ,వుంచండి" అంది రజని. చాలాకాలం తర్వాత ఘనీభవించిన ఆమె హృదయం కరిగి కన్నీళ్ళ రూపంలో బయటకొచ్చింది. "మీలాంటి భర్త దొరకడం ఆమె అదృష్టం" అంది మనస్ఫూర్తిగా.

అందుబాటులో డబ్బుకు దొరికే సుఖం అటూ, తనను వీడనంటోన్న దుఃఖాల సాహచర్యం ఇటూ! సుఖం వైపు ఆశగా చూడ్డం సహజం. అయితే ఆ సుఖం కన్నా మానవత్వం వెయ్యి రెట్లు గొప్పదై నిలిచినప్పుడు, సుఖాన్ని ఇచ్చేవారికీ, పుచ్చుకునే వారికీ కళ్ళు తడిగాక తప్పదు.

తెలుగు కళా సమితి (మ్యాకేర్స్) వారి కార్టూన్ల పోటీలో బహుమతి పొందిన కార్టూన్





"అమెరికా అమ్మాయిని పెళ్ళి చేసుకున్నావు కదా. నీ కాపురం ఎలా వుంది?"

"మా అమ్మకు ఇంగ్లీషు రాదు, నా భార్యకు తెలుగు రాదు. అందుకే ఎలాంటి గొడవ లేకుండా మా ఇల్లు ప్రశాంతంగా వుంది."

— పి.విమల

From TFAS Trustees:

Members/Guests:

On behalf of the TFAS Trustees I want to write to you in this space every month on events and issues important to us. Some of these are just FYI, and some for your action. Please call or write to me with your feed back related to TFAS or Telugu Community activities in general.

This month let me brief you on some of the decisions made at the Trustees' meeting on April 21, 1990:

1. Even though it has been difficult to arrange food at our functions for 350-400 attendees we have decided to continue the tradition for Ugadi and Deepavali. We need volunteers to cook, serve and clean up. (Please give your name to Srilata if you can join the rest of the volunteers who have been doing a great job for many years.)

2. We have decided that TFAS position on supporting the construction of temples should be neutral.

3. Philanthropic - TFAS constitution deos not explicitly identify collection and donation of funds to Indian Organizations involved in philanthropic activities. TANA Foundation, Heart and Hand for Handicapped, India Development Service are examples of many organizations with primary objective to facilitate funding philanthropic activities in India. TFAS Trustees discussed and decided against adding to our constitution the funding of Indian philanthropic activities as one of the primary objectives of TFAS. Such an activity requires careful approval by TFAS of proposed projects in India and monitoring their progress to assure funds sent are used properly to meet the US Internal Revenue Service guidelines. Since there are a number of other organizations to perform this function, TFAS can cooperate with them and concentrate on other activities. This decison does not prevent limited philanthropic activities in US or India as approved by the Trustees. If you have any comments or suggestions please feel free to discuss with Ramana Munagala, our chairperson of Philanthropic committee.

Murty P. Bhavaraju
President - TFAS

Some Back ground on Kuchipudi Program:

By the time you see this note the Kuchipudi program would be over on June 1, 1990. If you are wondering how TFAS got involved in this program, here is why:

TANA wanted our cooperation in organizing the program in New Jersey. The Kuchipudi party has just happened to be available on that day due to a cancellation and they wanted to give a performance to raise funds for Andhra Pradesh Cyclone Relief. We felt that this would be a great idea, so we agreed to cooperate in arranging the program. We thank you if you attended the program even with the short notice. - Murty P. Bhavaraju, President - TFAS.

Clothes for the Cyclone Victims:

Coalition of Indian Organizations, New Jersey is organizing a drive to collect clothes for the cyclone victims. Please call Ms. Laxmi Anand, (201) 283-0311 for further information.

FUTURE PROGRAMS OF TFAS:

1. June 30, 1990: Variety Entertainment
   Presentation of K.V.Rao-Jyothi Rao
   Award to Dr. Bezawada Gopala Reddy. (Info on Page 5)

2. TLCA Summer Picnic in cooperation with TFAS
   July 29, 1990. (Info on Page 6)

3. TALENT SHOW: August 26, 1990: Light Vocal or Instrumental Music, Dance, Skit, Fancy Dress, Mimicry, Gymnastics and more. Call Srilata Rao: (201) 755-7512, Mahesh Saladi: (718) 956-9151 for participation. Events will be selected to provide a variety. Stall space will be provided at a nominal contribution to vendors (Jewels, Sarees, Food, Arts & Crafts etc.). Please contact Murty Bhavaraju: (201) 334-4586, Krishna Vemuri: (201) 249-8468

   VENUE: FRANKLIN HIGH SCHOOL, HAMILTON ST & FRANKLIN BLVD. SOMERSET, NJ 08873.

   TIME: 1 PM TO 5 PM.

NEWS:

Mr. Mikkilineni Radhakrishna Murthy, Famous Drama and Film Artist and Writer is visiting US. Please contact: Mr. C.V. Hari (305) 474-0102 for programs in your area.

ప్రసిద్ధ కళాకారులు, రచయిత; శ్రీ మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి గారు అమెరికా పర్యటిస్తున్నారు. ఆయనను కార్యక్రమములకు ఆహ్వానానికి సి.వి. హరి (305) 474-0102 ను పిలవండి.

2. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రులు డా. మర్రి చెన్నారెడ్డి గారు మే 30 నుండి జూన్ 12 వరకు అమెరికా పర్యటించారు. ఆ పర్యటన వివరములను వచ్చే సంచికలో చదవండి.

3. జూన్ 1వ తేదీన న్యూజెర్సీలోని సాంప్సన్ జి. స్మిత్ స్కూల్లో డా. వెంపటి చిన్నసత్యం గారి పర్యవేక్షణలో శ్రీమతులు శారమేష్, చిరంజీవులు లక్ష్మి, శుభ మరువాడల కూచిపూడి నృత్య కార్యక్రమము, అత్యంత రసవత్తరంగ సర్వాంగ సుందరంగా జరిగింది. సమీక్ష వచ్చే సంచికలో.

## Viswam Financial Services

*Thoga Viswam*

826 Inman Avenue
Edison, NJ 08820

201-396-4860
201-530-9312

25 Mechanic Street
Red Bank, NJ 07701

*Our Financial Services Team* is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer ) quality **Professional, Financial, Investment and Insurance** Services.

We are associated with the **Northwestern Mutual Life** and a large number of other *Quality* Insurance Carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

*Life Insurance
*Insured Savings Plan
*Disability Income Plan
*Children's Education Plan
*Health Insurance Plan
*Visitors' Medical Insurance

**INVESTMENT PRODUCTS**

*Money Market Funds
*Stocks & Bonds
*Mutual Funds
*Zero Coupon Bonds
*C.Ds

**RETIREMENT PLANS**

*IRA and Keogh Plans
*Pension Plan
*Profit Sharing Plan
*401(k) Plan
**Annuities**
*Funding Options*
- Securities and CDs

- **You can call us with complete confidence that you are getting the best.**
- **Our mission is to enhance the overall financial well-being of our clients.**

## *The Fastest Way For Your Savings To Grow...*

### Earn highest interest

We pay the highest interest rates allowed by law on money deposited in India. No bank can pay higher rates on Foreign Currency Non Resident (FCNR – US dollars or pounds sterling) or Non Resident External (NRE – rupee) accounts.

### Fast, efficient service

You are a valued customer at SBI, not an account number on a computer screen. Our employees give you fast, efficient service with up-to-date account information. Deposit your money in India and get personal banking service with all the benefits of modern banking technology. Our computerized services are spreading in India to continually improve our services for you.

### It's easy to bank with SBI

Open and operate your accounts by mail. Or call us toll free to get current interest and exchange rates, account application forms or for information about your personal banking needs.

### You can benefit by banking with SBI

* No income, wealth or gift tax in India
* Low minimum balances; no service charges to maintain account
* Deposits fully repatriable in dollars
* Loans freely available against fixed deposits
* Earn interest from day of deposit

CALL TOLL-FREE 1-800-227-4309

**STATE BANK OF INDIA** where your money grows fast

**NEW YORK:** 460 PARK AVE. (57TH ST.) NEW YORK, NY 10022 • (212) 735-9600
42-08 MAIN STREET, FLUSHING, NY 11355 • (718) 445-3900
**LOS ANGELES:** 707 WILSHIRE BLVD., SUITE 1995, LOS ANGELES, CA 90017 • (213) 623-725
**CHICAGO:** 19 LASALLE STREET, SUITE 200, CHICAGO, IL 60603 • (312) 621-1200

# రుబాయీలు (2) : శ్రీ తిరుమల శ్రీనివాసాచార్యులు హైదరాబాదు. ఆం.ప్ర.

బాంబులు నవ్వించలేవు పువ్వులను
బాకులు వెల్గించలేవు దివ్వెలను
నెత్తురుతో సరదాగా నే స్తంచేసే
తుపాకులు పిలువలేవు గువ్వలను.

*

ప్రవహించే నది వెనకకు మరలేనా
కరిగిన కాలం మళ్ళీ మరలేనా
నేలనుంచి నింగిదాక ధనం పోసినా
నా మనస్సు ఈ మట్టిని మరచేనా

*

పదవీవ్యామోహానికి ఫలితమేమిటో!
హృదయంలో విషముంటే ఫలితమేమిటో!
భారతాన్ని పరికిస్తే తెలుస్తుందిలే
కౌటిల్యం బుసకొడితే ఫలితమేమిటో!

*

మనుషుల్లో శిర సెత్తే వెలుగుమేడలెన్నెన్నో!
మనసుల్లో పడగెత్తే సిలిసీడలెన్నెన్నో!
వ్యాసఋషీ! చూపినావు భారతేతిహాసంలో
ధర్మాన్నే కాటేసే చీడపీడ లెన్నెన్నో!

*

గాంభీర్యం ఉంటేనే సాహిత్యంకదా
మాధుర్యం ఉంటేనే సంగీతం కదా
మతం కులం భాష దేశమేదైన
మంచితనం ఉంటేనే జీవితం కదా.

*

అన్నిచోట్ల లంచాలు మామూలే
అనుక్షణం అబద్ధాలు మామూలే
శనివారం దేవుడికొక కొబ్బరికాయ
నరకం మోక్షం మనకు మామూలే.

*

కూలివాని గుడిసె కూలగొట్టకు
జాలిమాని పేదకడుపు గొట్టకు
దొరలా బ్రతకాలంటే ఒకటే మార్గం
ద్రోహంతో స్నేహం తలపెట్టకు.

*

రవికిరణం ఈ భూమిని తాకినట్లుగా
మృదుపవనం పూరేకును సోకినట్లుగా
కవి కవనం రసికుని ఎద చేరాలి
పూలఋతువు సుమవనాన్ని మీటినట్లుగా.

దారిద్ర్యంపై విసిరెయ్ బాంబులను
అజ్ఞానంపై విసిరెయ్ బాంబులను
జింకలనెత్తురు మరిగిన పులులపై
గురిదప్పక విసిరివెయ్ బాంబులను.

*

'అ ఆ' లూ పలికాను ఈ నాలుకతో
'అలిఫ్‌బే'లు పలికాను ఈ నాలుకతో
భాషలన్ని పువ్వులురా పిచ్చోడా!
ఎందుకలా పొడుస్తావు ఈ నాలుకతో

*

ఒక గంపెడు పువ్వుల ధర తెలుసు
లక్షల కొవ్వొత్తుల ధర తెలుసు
పరిమళాల ప్రకాశాల విలువలు
ఎంతటి ధనికునికైనా ఏం తెలుసు?

*

చలికాలం వచ్చిందని రగ్గు కొనేశాను
చలి కాగక కాశ్మీరుశాల్వా కొనేశాను
పెళ్లయి నా ప్రియభామిని దరిచేరగనే
రగ్గూ శాల్వా బైటకు విసిరేశాను.

*

నీ లేఖినిలో ఉంది సుందరనాకం
నీ లేఖినిలో ఉంది మానవలోకం
కాళిదాస! నీ కవితకు ఉపమానం ఏది?
సుధావాహినీవీచిక నీ ప్రతి శ్లోకం.

*

హిమభూధరసౌందర్యం నీ కవనం
భరతసంస్కృతి వైభవం నీ కవనం
కాళిదాస! నీ స్వాంతం వసంతమే
శాస్త్రకళాసంగమమే నీ కవనం.

*

మాటల్లో మకరందం ఒలికిస్తావా
కావ్యంలో కలికితనం చిలికిస్తావా
ఏం లాభం? మనసులో వంచన ఉంటే
కవనంతో ఈ లోకం వెలిగిస్తావా.

*

అమావాస్య వస్తుంది ఒకొకసారి
పున్నమీ నవ్వుతుంది ఒకొకసారి
నీలవేణి చంద్రముఖి నా చెలివస్తే
అమవసపున్నమలు వచ్చు కలిసి ఒకేసారి.

*

ఆకాశంలోన పుట్టె ఒకడు అర్కుడు
అవనిపైన ఒకడు పుట్టె విక్రమార్కుడు
కనిపిస్తాడొకడు నేడు ప్రతి ఇద్దరిలో
అసలు రంగు బయటపడని అక్రమార్కుడు.

*

జెండాలు ఎగిరితే కమలాన్ని
గుండాలు ఎదురైతే ఖడ్గాన్ని
పువ్వైనా కత్తైనా నేనేరా
ప్రాణమిచ్చి రక్షిస్తా దేశాన్ని.

*

కావేరీనదిలోని నీటిని నేనే
కృష్ణాగౌతములలోని నీటిని నేనే
నేనేలే సురగంగాలహరినీ
గుండె చీల్చి చూడు భరతదేశం నేనే.

*

హిమాలయం ఒక్కటుంటే ఏం లాభం
ప్రతిచోట రేగుతుంటే ప్రలోభం
ఈ దేశంలో పొంగిన ప్రతి హృదయం
కావాలి హిమవద్గిరి సన్నిభం.

*

బాపూజీ నవ్వుంది ఈ జెండాలో
అల్లూరి అగ్ని ఉంది ఈ జెండాలో
గగనానికి ఎగరేసిన నెహ్రూ పావురాలు
కళ్ళుంటే చూసుకో ఈ జెండాలో.

*

దొంగలకూ రకరకాల శిక్షలున్నవి
హంతలకూ భిన్న మరణశిక్షలున్నవి
న్యాయానికి స్థానమైన నా దేశంలో
తుచ్ఛులైన నేతల కేశిక్షలున్నవి?

*

జ్ఞానగంగ పొంగులెత్తె శంకర! నీలో
ప్రతిభారవి ప్రతిఫలించె శంకర! నీలో
నలుదిక్కులు ఒక్కటాయె నీ వచస్సుతో
భారతాత్మ ప్రకాశించె శంకర! నీలో

*

శాస్త్ర జలధి అలలెత్తెను నీ పలుకుల్లో
కళాకల్పశాఖి పూచె నీ పలుకుల్లో
బ్రహ్మసూత్ర భాష్యసృష్టి చూసి శంకరా
భారతియే నర్తించెను నీ పలుకుల్లో

*

సిమెంటులో బూడిదను కలిపేశారు
రవ్వలోన ఇసుకరవ్వ కలిపేశారు
వీళంతా ఎవరోకాదు నా సోదరులే!
అందుకే నన్ను దుమ్ములో కలిపేశారు.

*

డబ్బుంటే దుకాణం పెట్టుకో
తెలివుంటే బ్రతుకుబండి నెట్టుకో
పదవి ఊడిపోతేనేం ప్రజాసేవ ముఖ్యం
ఏదైనా కొత్తపార్టీ పెట్టుకో.

*

టిక్కెటు దొరికేదాక పార్టీవేదం
ఓట్లు పడేదాక పేదప్రజలే వేదం
ఎన్నికలో గెలిచి పదవి వచ్చిందంటే
తనకూ ఈ ప్రజలకూ అంతా భేదం.

*

ప్రతి గిరిలో సెలయేరు ఉదయించాలి
ప్రతి ఝరిలో విద్యుత్తులు ఉదయించాలి
విద్యుత్తును ప్రతి చీకటివాకిటిలోకి
ఉరికించే మహాత్ములే ఉదయించాలి.

*

కవులల్లో ఉన్నారు 'కరుణశ్రీ'లు
కష్టపడి వ్రాశారు 'ఉదయశ్రీ'లు
కష్టపడక తెస్తారు మన నాయకులు
పార్టీలను మార్చుటలో పద్మశ్రీలు.

*

పెళ్లిచేసుకుంటేనే భోగాలు
పిల్లలిద్దరిని కంటే భాగాలు
ఇద్దరినీ ముగ్గురినీ దాటావో
ఇల్లాలికి పిల్లలకూ రోగాలు

*

ప్రతినవలకు, నాటకానికి సాధారణంగా ఒక షరావుంటుంది- "ఇందులో పాత్రలు, సంఘటనలు కల్పితాలు. ఎవరినీ ఉద్దేశించి వ్రాయబడలేదు."

ఇటీవలి కాలంలో ఊకదంపుగా వెలువడిన నవలలను అతిగా చదువుతున్న ముగ్ధ మనోహరికి ఆ షరాను చూసినప్పుడల్లా అరికాలిమంటనెత్తికెక్కి అరుస్తుంది. "ఈ సంగతి వేరే చెప్పాలేంటి! కల్పితాలు కాబట్టే ఇంత చచ్చుగా వున్నాయి. ఈ రాసేవాళ్ళ ఊహాశక్తి ఎంత అధ్వాన్నంగా వుందో చూస్తే తెలియడంలా! ఈ పిచ్చి అలవాటు ఎందుకు మానరు?"

# విడిపోతున్న సంబంధాలు

— విజయశ్రీ

సావిత్రి ముప్పయవ గేటు దగ్గర నిలబడి ఎదురు చూస్తోంది. ప్లేను దిగిన ప్రయాణీకులు ఒకరి తర్వాత ఒకరు వచ్చి తనని తప్పించుకు నడుస్తూ వెళ్ళిపోతున్నారు. తను వచ్చి రెండు గంటలయింది. ఇంటి దగ్గర నుంచి బయలు దేరేముందు ఎయిర్ లైన్స్ ని పిలిచి అడిగింది ప్లేను రైట్ టైముకి వస్తోందా అని. కంప్యూటరు కరక్టు టైము చూపిస్తోంది అని సమాధానం చెప్పారు. ఆకలి వేస్తోంది. సంధ్యతో కలిసి తినవచ్చుగదా అని ఇంటి దగ్గర డిన్నరు తయారు చేసి రెడీగా పెట్టి వచ్చింది. తీరా ఎయిర్ పోర్టుకి వచ్చే సరికి ప్లేను లేటుగా వస్తోందన్నారు. ఇదిగో, అదిగో అంటూ రెండు గంటలు ఆలస్యం చేశారు

నల్లటి హేండ్ బాగ్ భుజాల మీద వేలాడుతూ, ఎర్రటి బ్లౌజు, టైట్ గా ఉన్న జీన్సు, వత్తుగా ఉన్న నల్లటి గిరజాల జుట్టు, రెండు చేతుల నిండా గలగలమంటూ గాజులు -- గేటులోంచి బయటికి వచ్చింది సంధ్య. "హావార్యూ? మామ్?" అంటూ కళ్ళలోకి చూస్తూ వచ్చి సావిత్రిని కౌగలించుకుంది.

"ఐయాం ఓకే, హావార్యూ? ట్రిప్పు ఎలా ఉంది?" అంది కూతురి గిరజాల జుట్టు సర్దుతూ సావిత్రి.

"పరవాలేదు"

"బాలా లేటయింది; ప్లేనులో ఏమయినా తిన్నావా?"

"ఆఁ! ఏదో ఇచ్చారు వాళ్ళు మాటల్లో కలిపేసి. నేను ముట్టుకోలేదు. బ్రెడ్ కాస్త తిన్నాను ... డాడీ దగ్గర నుంచి ఫోను వచ్చిందా?"

"లేదు, బహుశః రేపటి దాకా తీరిక ఉండదు. రేపు రాత్రి పిలుస్తారేమో మరి?"

"డాడీ పిలుస్తారంటావా?"

"పిలుస్తారు"

"ఏమిటి నీకంత ధైర్యం?"

"పిలుస్తారే, పిలుస్తానని చెప్పారు"

గేటు వదలి ఇద్దరూ పక్కపక్కల నడుస్తూ టెర్మినల్ వైపు నడవటం మొదలుపెట్టారు. తల్లి, కూతురు అయినా అక్కచెల్లెళ్ళులా కనిపిస్తున్నారు. హెయిర్ స్టైల్ లో తేడా గమనించక పోతే సంధ్య అచ్చు వాళ్ళమ్మ లాగే ఉంటుంది. ముఖం మీద ముక్కుకి దగ్గరే కుడివైపు పెదవి పైభాగంలో నల్లటి ముత్యంలా ఒక పుట్టుమచ్చ తీర్చిదిద్దిన ముఖలావణ్యానికి ప్రత్యేకత కల్పించింది. చుట్టూ ఉన్న ప్రపంచంలో జరుగుతున్న ప్రతి విశేషం మిస్ అవకుండా చూడాలనే ఆకాంక్షతో కళ్ళు గిరగిర తిప్పుకుంటూ మాట్లాడుతోంది. చిన్నప్పుడు తను సంధ్యకి నడక నేర్పేటప్పుడు సావిత్రి బతిమాలుకునేది, "ఆ కళ్ళు కాస్త నిలబెట్టి చేతులకేసి చూస్తూ అడుగులు వెయ్యి తల్లీ" అని.

బేగేజి వచ్చే చోటుకి వచ్చి నిలబడ్డారు. ఇంకా సంధ్య సామాను దిగటంలేదు.

"రాబర్టు ఎలా ఉన్నాడు? అతను కూడా వస్తాడేమో ననుకున్నాను" అంది సావిత్రి.

"మొదట్లో ఇద్దరం వద్దామనే అనుకున్నాము. కాని ఆలోచించి ఈ పరిస్థితుల్లో నేనొక్కర్తెనే రావటం మంచిదని నిర్ణయించుకున్నాం. అతనికి సెలవు కూడా దొరకేది కాదులే."

"ఉద్యోగం ఎలా ఉంది?"

"బాగానే ఉంది క్రిందటి వారం అతనికి ప్రమోషన్ వచ్చింది."

"నీ ఉద్యోగం ఎలా ఉంది?"

"నాదీ బాగానే ఉంది. వచ్చే సంవత్సరం మళ్ళా స్కూల్లో చేరదామనుకుంటున్నాను. రెండు సంవత్సరాలు కష్టపడితే ఫార్మసిస్టుగా పని చెయ్యవచ్చును"

"అయితే ఇంక మెడికల్ స్కూలుకి వెళ్ళే ప్రయత్నం మానేసినట్లేనా?"

సంధ్య నిశ్శబ్దంతో సమాధానం ఇచ్చింది.

సూట్ కేసులు రావటం ప్రారంభం అయింది. సావిత్రి బెల్టుకి దగ్గరగా నిలబడి సంధ్య బేగేజి కోసం చూస్తోంది.

సంధ్య మనస్సులో డాడీకి తనకి మధ్యన జరిగిన చర్చలన్నీ ఒకటి తర్వాత ఒకటి రికార్డు ప్లే చేస్తున్నాయి. మొట్ట మొదటి రోజు తనతో డాడీ గట్టిగా మాట్లాడినట్లుగా ఇంకా జ్ఞాపకం ఉంది.

× × × ×

సంధ్య, రాబర్టు కాలేజీ క్యాంపస్ లో కాన్సర్టు అయిన తర్వాత రాత్రి లేటుగా వచ్చారు ఇంటికి. సంధ్యని డ్రైవ్ వే లోనే దింపేసి వెళ్ళిపోయాడు రాబర్టు. పన్నెండు గంటలయింది. గరాజ్ లో లైటు వెలుగుతోంది. కిచెన్ డోర్ తెరిచి లోపలికి నెమ్మదిగా అడుగుపెట్టింది సంధ్య. డెన్ లో లైటులన్నీ వెలుగుతున్నాయి. సుదర్శనరావు లైటుకి దగ్గరగా సోఫాలో కూర్చుని చదువుకుంటున్నాడు. అడుగులో అడుగు వేసుకుంటూ నడుస్తున్న సంధ్యని చూడగానే లేచి నిలబడ్డాడు.

"పదిగంటలకి కాన్సర్టు అయిపోయింది కదా ఇంత వరకూ ఏం చేస్తున్నారు. ఇప్పుడు పన్నెండయింది తెలుసా?" అన్నాడు సంధ్యకేసి తీక్షణంగా చూస్తూ. సంధ్య సమాధానం కోసం వెతుక్కుంటూ ఉంటే ఈలోపుగా లోపలినుంచి సావిత్రి వచ్చింది.

"రేపంతా తీరిక ఉండదు, రిహార్సల్సులాంటి ప్రోగ్రాములాంటి. మళ్ళా పొద్దున్నే లేవాలి. త్వరగా వెళ్ళ

"నిద్రపోయి రెస్టు తీసుకో" అని సావిత్రి సంధ్యని వెంటనే లోపలికి పంపించేసింది.

ఇలా అనేకసార్లు డాడీ కోపానికి ఆహుతికాకుండా సంధ్యని సావిత్రి కాపాడేది. నిజంగా సుదర్శనరావు అంత కోపిష్టుడు కాదు. తన కూతురు ఏ పొరపాటు పరిస్థితుల్లో చిక్కుపడుతుందోనని భయం. ఆ భయమే కోపంగా పరిణమించేది.

× × × ×

తన ఇరవై రెండో పుట్టిన రోజుకి ముందు రోజు. సంధ్య రెండు చేతులలో షాపింగ్ బేగులు పట్టుకుని కిచెన్ గుమ్మం దగ్గర నిలబడి బెల్ కొట్టింది. తండ్రి తలుపు తీశాడు. చేతుల్లోంచి జారిపోతున్న గిఫ్టు పేకెట్లు కొన్ని తను తీసుకుని లోపల పెడుతూ,

"ఎవరికమ్మా ఈ బహుమతులన్నీ, నీ పుట్టిన రోజుకి నువ్వే కావలసినవన్నీ కొనుక్కుంటున్నట్లుంది." అన్నాడు.

"కాదు డాడీ, వీటిలో సగం రాబర్టుకి"

"నా పుట్టిన రోజుకి అతనివ్వాలిగాని, నువ్వు ఇవ్వటం ఏమిటమ్మా?"

"అది కాదు నా పుట్టిన రోజు నాకు మరొక విశేషం ఉంది"

"ఏమిటది, నాకు సర్ప్రైజా అది?"

"డాడీ, వుయార్ గోయింగ్ టుబి ఎంగేజ్డ్"

సుదర్శనరావు స్తబ్ధుడై నిలబడి పోయాడు. తన తండ్రి ముఖంలో చూసిన నిరుత్సాహం, కలవరం సంధ్య ఎన్నడూ మరిచిపోలేదు.

"వివాహం అనే సంస్థపై మన భారతీయ హిందూ సంఘంలో ఉన్న నమ్మకం, గౌరవం అమెరికను సాంప్రదాయంలో కనిపించదమ్మా. కాస్త కష్టం కలిగినా, అనుమానం కలిగినా విడాకులు మొదటి పరిష్కార మార్గంగా పరిగణిస్తారు. భార్యాభర్తలు స్నేహితులుగా ఉన్నంతకాలం పరవాలేదు. కాస్త మనస్పర్థలు బయలుదేరితే చాలు ఎటువంటి విపరీతాలకి జీవితం దారి తీస్తుందో చెప్పలేము. మన సాంప్రదాయంలో ఉన్న బాధ్యతాయుత ప్రవర్తన ఇక్కడి వాళ్లలో కనిపించదమ్మా" --- ఇలాంటి లెక్చర్లు ఎన్నో వింది తండ్రి దగ్గర నుంచి. కాని సంధ్య సంస్కృతి సాంప్రదాయాలని అసలు మనసులో ప్రవేశించనివ్వలేదు. తను భారతీయ సంస్కృతిలో మునిగి తేలుతున్న సంఘంలో పెరగలేదు. అయినా తను చాలా బాధ్యతతో నడుచుకునే వ్యక్తినని నమ్మకం. తనకు తెలుసున్నంత వరకు రాబర్టులో సంఘమర్యాదలకి బానిసత్వై బలితే సూచనలు ఏమీ కనిపించలేదు. ప్రతి విషయాన్ని మంచి చెడు రెండూ ఆలోచించి విమర్శించగలవాడు. ఎవరికీ ఏవిధంగాను తన ప్రవర్తన వల్ల కష్టం కలగకూడదనే దృఢ నమ్మకంలో నడుచుకునే మనిషి.

అమ్మకి నాన్నకి తన పెళ్లి విషయంలో ఎన్నోసార్లు చాలా హాట్ హాట్ డిస్కషన్లు జరిగాయన్న విషయం సంధ్యకి తెలుసు. సావిత్రితో అన్నాడు ఒకసారి సుదర్శనరావు,

"తనకిష్టం వచ్చిన వాళ్లని పెళ్లి చేసుకోవటానికి నేను అడ్డుపెట్టటంలేదు. మన సాంప్రదాయంలో పుట్టి పెరిగిన వ్యక్తితో వివాహ సంబంధం మంచిదని నా అభిప్రాయం. నెయ్యం, కయ్యం, వియ్యం సరితూగిన వారితో చెయ్యాలని అంటారు మనవాళ్లు"

సావిత్రి కూడా సమర్థురాలే వాదనలో. "పరాయి దేశంలో స్థిరపడిన వారికి ఈ పాత సామెతలు పనికి వస్తాయని నేను అనుకోను. ఈ దేశం జనం అంతా పనికిరాని వాళ్లు కాదు కదా. వాళ్లతో స్నేహాలు పెంచుకుంటున్నాం, కలిసి ఉద్యోగాలు చేస్తున్నాం. ఇక సంబంధాలు పెట్టుకోవటానికి పనికిరారా వాళ్లు?"

× × × ×

పార్కింగ్ లాట్ లో ప్రవేశించారిద్దరూ. కారుని వెంటనే సంధ్య గుర్తుపట్టింది. తను పెళ్లికి పూర్వం కొనుక్కున్న కారది. పెళ్లి అయిన తర్వాత అమ్మకిచ్చి వెళ్లిపోయింది. ఇద్దరూ సాయం పట్టి సూట్‌కేసు కారు ట్రంకులో పెట్టారు. సావిత్రి డ్రైవరు సీటులో కెక్కింది. సంధ్య పాసింజరు సీటులో కూర్చుని సీట్ బెల్టు పెట్టుకోగానే కారు కదిలింది. ఇద్దరి మనసులూ పరిపరి విధాల పరుగెడుతూంటే ఫ్రీవే మీద కారు సాఫీగా ప్రయాణం సాగించింది.

అమెరికన్లు విడాకులివ్వటానికి వెనుదీయ్యరమ్మా అని వాదించిన డాడీ ఈ రోజున అమ్మని విడిచి వెళ్లిపోవటానికి కారణం ఏమయి ఉంటుందా అని పరిపరివిధాల సంధ్య మనస్సు అన్వేషిస్తోంది.

ఇదంతా మరిచిపోగలిగే పాడు కలయితే ఎంత బాగుండును అని సావిత్రి మనస్సు బయటి ప్రపంచాన్ని తరిచి తరిచి చూస్తోంది.

కారు ఇంటికి చేరగానే అప్పుడే డ్రైవ్ చేసుకుని వచ్చిన కొడుకు ప్రసాదు తన సామాన్లు ట్రంకులోంచి దింపుకుంటూ నిలబడ్డాడు. కారులోంచి దిగుతున్న సావిత్రిని చూసిన వెంటనే దూసుకొస్తున్న ఉద్రేకంతో అడిగాడు, "డాడీ ఎందుకిలా చేస్తున్నాడో నీకేమయినా ఎక్స్‌ప్లెయిను చేశాడా వెళ్లిపోయే ముందు?"

సావిత్రి ప్రసాదు ప్రశ్నకి సమాధానం ఇవ్వలేదు. "భారతి, పిల్లాడు ఎలా ఉన్నారు?" అని ఎదురు ప్రశ్నవేసింది.

సుదర్శనరావు ఈమధ్యనే కొత్తగా కట్టించిన మూడంతస్తుల భవనంలోకి గెరాజ్ డోర్ తెరుచుకోగానే తల్లి, కూతురు, కొడుకు నిశ్శబ్దంగా ప్రవేశించారు.

తెలుగువారికి ప్రత్యేక వసతులతో తెలుగులో వ్యవహారం

# TASNEEM, M.D.,

PEDIATRICS

Infants, Children and Adolescents

**Office Hours By Appointment**

**136-30 Sanford Avenue, Suite B**
**Flushing, NY 11355**

**(718) 358-3100**

**LAKSHMI VADAPALLI, M.D.**

Board Certified in Internal Medicine

* SPECIALIZING IN DIABETES *

New Patients Always Welcomed

Accept Co-Med, Medicare, Pro-Care, Healthways

**(201) 821-0873**

**1950 Highway 27**
**North Brunswick, NJ 08902**

Call for Hours and Appointment
Weekend and Evening Hours Available

**WITH BEST COMPLIMENTS FROM**

Dr. PRASAD R. GUDAVALLI

and

GOOD CARE NURSING AGENCY

1 Hanson Place, Suite 1412
Brooklyn, NY 11243

**(718) 622-4300**

Corals, Pearls, Jade, Crystals
Turquoise and Costume Jewelry
AT DISCOUNT PRICES

*NEETHA CORALS*

IMPORTER

Call: Neeta Acharya
34-36, 70th Street
Jackson Hts. NY 11372

* 4 Blocks from Sam & Raj
* 2 Miles from Hindu Temple via Northern Boulevard
* Open 7 days by appointment
* Mail Orders Welcomed

**(718) 779-2947**

## MATRIMONIALS

**M9004063:** Friend invites correspondence for Andhra Vysya Computer Professional, MS, 27 yrs. 5'6" from well educated, beautiful Vysya girls. Pl. Call (201) 321-8637.

**M9004073:** For a Brahmin gentleman, 30 yrs. 5'8", Employed as CPA in US, PR, from Tall, Fair girls. Pl.call (508) 624-4516.

**M9005082:** For a Telugu Brahmin, M.Sc.,worked as a software developer in Qatar, Had courses in England, 35 yrs. 5'10" working in India from fair and beautiful citizen US/Canada girls of 30 years. Caste/Language no bar. w.r.t. K.B. Rao, 1-4-886/1-13, New Bakaram, Hyderabad - 500 380.

**M9005092:** Parents invite alliance from well educated Brahmin girls for their son, MD, 27 yrs. 5'6", PR/US. Pl. w.r.t. the following address.

**F9004063:** For a Vydiki Telugu Brahmin girl, 30 yrs. Comp.Scientist, well settled in US from Non-Sandilyasa Telugu Brahmins settled in US. Pl. Call (201) 625-0741.

**F9004073:** For a divorced in 10 days, employed girl, 38 yrs. 5'2", well educated, musician, and painter from settled gentlemen. Caste or region no bar. Pl. w.r.t. following address .

**F9004083 & F9004093:** For Kausika Vaidiki Brahmin girls: 1. Ph.D. (Quantum Optics), 30 yrs, 5'3" & 2. M.Phil (Life Sciences), 25 yrs. 5'4", from well qualified/settled Telugu Brahmin Gentlemen in US below 35 & 30 yrs. respectively. Pl.w.t. Mr. Suryakanth Rao, "Meduri", Avanti Nagar, Basheer Bagh, Hyderabad - 500 029, India.

**F9005102:** For a Kamma girl completing research in microbiology, 27 yrs from Kamma Fair Tee-totaller, Healthy groom,Ph.D/Engr/MS, India/Abroad, over 5'4", below 32 yrs. Pl. Call (201) 422-7320.

**F9005112:** For a 37 yr. old widow with 10 year old son visiting U.S.A. from Telugu Brahmin divorced/widowed men. Pl.Call (609) 799-2175.

**F9005122:** For a Telugu Kamma girl, 28 yrs. 5'4", tall, doing MS in US from qualified individuals. Pl. Call (201) 249-9047.

**F9006131:** Sister invites correspondence for a Telugu Kamma Girl, 26 yrs. 5'3" tall, F1 Visa, from Kamma gentleman in US below 35 yrs. Pl. Call (301) 281-9130.

*************************************

Matrimonial Enquiries & Info. TFAS-MS, 1 Woodlake Dr. Piscataway, NJ 08854. When responding to this address please respond with particulars of the respondent so that we can forward them to the advertiser. **Please note that neither TFAS, Telugu Jyothi nor any of its members are responsible for any consequences resulting out of this column.**

*************************************

PR=Permanent Resident
CT=Citizen of US

-----------------------------------

For Members of TFAS, the matrimonial ad will appear for three times only. If they would like us to continue the for 3 more times a written request is to be made. For non-members, the ad donation is $5/per insert.

*************************************



## నాయకుడి అలక

అప్పుడు నా మాట విని
నన్నెన్నుకున్నావు కదా
నువ్వేదో జ్ఞాని వనుకున్నా.
ఒరే ఓటరు బాబూ
ఎన్నేళ్ళైందిరా నేనొచ్చి?
ఇప్పుడే పొమ్మంటావేరా యింటికి?
ఎన్నెన్ని కలలున్నాయిరా నా కళ్ళలో?
ఏమేం చెయ్యాలనుకున్నానో తెల్సురా నీకు?
ప్రతి గొట్టంగాడి దావాలూ పట్టించుకునే ఈ కోర్టులూ
ప్రతి బిల్లులోనూ చిల్లులు వెదికే యీ లెజిస్లేచరూ
మా ఆత్మగౌరవాన్ని కూడా గుర్తించమనే ఈ ఉద్యోగులూ.
ఈ ప్రజలూ
నువ్వూ, ఆఖరికి నువ్వూ
నువ్వు కూడా నన్నొద్దంటే
నాకేం పనిలే, నే పోతా
దేవుడితో చెప్పేస్తా
నిన్ను వాడు కూడా రక్షించలేడని!
బుద్ధిలేని యీ దేశమంత్రసేని రద్దు చేసేసి
గతవైభవపు రాజరికాన్ని తిరిగి లాక్కొస్తానే గానీ
నేను మాత్రం నీ దేశాన్ని అభివృద్ధి చెయ్యనని!

— పీయుప్పి మురళి
CLAREMONT, CA.




• 22 kt. GOLD SETS
EXCLUSIVELY DESIGNED With.
- Precious & Semi Precious Stones
- Ear Rings, Rings, Bangles,
- Bracelets, Pendants, etc.
- Both South & North Indian Designs.

24 kt. GOLD BANGLES,
• CHAINS, COINS etc.
• PEARLS • CORAL
• JADE • GARNET
• CRYSTALS etc.

• FASHION JEWELRY SETS
(Gold Plated) In Semi Precious Stones, For All Occasions.

CORAL & JADE NOVELTY INC.
80-35 159th STREET, JAMAICA N.Y. 11432
CALL SHANTA BHAT • 718-591-5154



## A Message From The Bank Non-Resident Indians Like To Call Their Own....

**Watch Your NRI Deposits In India Grow Fast With Our Highly Competitive Interest Rates!**

EARN:

**Upto 17.92% Per Annum On Your Non-Resident Rupee (NRE) Deposits**
(Yield for a 5-year deposit with reinvestment plan)

**Upto 11.34% Per Annum On Foreign Currency Non-Resident (FCNR) Deposits**
(Yield for a 3-year deposit with reinvestment plan)

Your Deposits Are:

**REPATRIABLE.**
**FREE** of income tax and wealth tax in India.
**FREE** of gift tax for gifts to close relatives.

With our **Personalized Service** we can provide you with details on many more attractive schemes to suit your particular needs. Just contact any of our nearest overseas branches, or one of the 1900 branches in India.

**Current Effective FCNR Rates (In US$)**

| PERIOD | SIMPLE INTEREST | EFFECTIVE ANNUAL YIELD |
|---|---|---|
| 6 Months | 9.50% | 9.50% |
| 1 Year | 9.75% | 9.99% |
| 2 Years | 10.00% | 10.77% |
| 3 Years | 10.00% | 11.34% |

बैंक ऑफ़ इंडिया
(भारत सरकार का उपक्रम)

**Bank of India**
(Government of India Undertaking)

**HEAD OFFICE:** Express Towers, Nariman Point, Bombay 400021, India
**NEW YORK BRANCH:** 277 Park Avenue, New York, NY 10172 • (212) 753-6100
**SAN FRANCISCO AGENCY:** 555 California Street, Suite #4444, San Francisco, CA 94104 • (415) 956-6326
**WEST INDIES BRANCH:** P.O. Box 694, Grand Cayman, Cayman Islands, West Indies

FOR FDIC INSURED LOCAL DEPOSITS & NON-RESIDENT INDIAN DEPOSITS PLEASE CALL OUR TOLL-FREE NO: **1-800-232-2828**

# గుడిలో తీర్థం (చరణామృతం)

- ఆచార్య కోట సుందరరామ శర్మ
LIVERMORE, CALIFORNIA

ఆరతి (సం. ఆరాత్రికం) ఇచ్చిన తర్వాత, ముఖ్యంగా వైష్ణవ దేవాలయాలలోని పూజారి గారు తీర్థం యిస్తారు. చరణామృతమనిన్నీ దాన్ని అంటారు, ముఖ్యంగా ఔత్తరాహులు అనగా, భగవంతుని చరణముల నుండి వచ్చిన అమృతం. అది ఒకసారి ఉద్ధరిణెడుగానీ, సమయ సందర్భాలను బట్టి మూడు తడవలు గానీ, కొంచెం ఎక్కువగా గానీ మన కుడిచేతిలో గ్రహించి, పెదవులకంటకుండా నోట్లో వేసి (పోసి)కుంటాము. ఆపైన ఆతడిచేతిని తలపై రాసుకుంటాము. ఏమిటి దీని అంతరార్థం? ఈ వేది కొందరికైనా అనిపించి వుండవచ్చు.

విష్ణుపాదముల నుండి వచ్చినది గంగ అని చాలామందికి తెలుసు. 'బ్రహ్మ కడిగిన పాదము' అని అన్నమాచార్యుల కీర్తనలో ఆ ముక్క చాలామంది విని వుంటారు. ఎప్పుడు బ్రహ్మ విష్ణు పాదములను కడిగిందనే ప్రశ్నకు ఈ క్రింది సందర్భంలో అర్థం: వామనావతార ఘట్టంలో, మూడడుగులు యిస్తానని బలి చక్రవర్తి అన్న మీదట వామనుడు 'ఇంతింతై వటుడింతయై' ఒక పాదంతో భూమినీ, ఒక పాదంతో ఆకాశాన్నీ, ఆ ఎత్తిన పాదం దించి మూడవ అడుగుగా బలి చక్రవర్తి తలపైనా పెట్టి - అతన్ని పాతాళానికి అణగద్రొక్కిన గాథ మనకందరకూ తెలిసిందే. ఆకాశంలో తన తండ్రియైన విష్ణువు పాదం చూచి, బ్రహ్మదేవుడు భక్తితో ఆ పాదం కడిగినాడు. ఇది శ్రీమద్భాగవత పురాణంలో వుంది. ఆ జలమే ఆకాశగంగ అయినది. అది అప్పటికి నది కాదు. ఒక మడుగు మాత్రమే. "మందాకినీ, వియద్గంగా, స్వర్ణదీ, సురదీర్ఘికా" అని అమరకోశం. తర్వాత మీరంతా భగీరథుడు గంగను భూలోకానికీ ఆపైన పాతాళలోకానికీ రప్పించడం అన్న పురాణగాథను విని వుంటారు. సగర చక్రవర్తి అశ్వమేధ యాగం చేస్తూంటే ఇంద్రుడు తన పదవి ఎక్కడ పోతుందో అని యాగాశ్వమును దొంగిలించి పాతాళంలో కపిలమహర్షి ఆశ్రమంలో కట్టివేయడం, సగర పుత్రులు గుఱ్ఱాన్ని వెదకడం కోసం, భూలోకం అంతా వెదకి భూమినంతా త్రవ్వితే సముద్రం (సాగరం) కావడం, పాతాళలోకానికి పోయి ఋష్యాశ్రమంలో గుఱ్ఱాన్ని చూచి, ఆ తపోధనుని మీద దోషారోపణ చేయడం, అందువల్ల ఆయన కోపించి శపించడం, సగరపుత్రులు అందరూ భస్మమై, పాతాళంలో భస్మరాశులుగా పడివుండడం, ఆ మీదట నాలుగు తరాలవరకూ వారి అస్థికలు పుణ్యనదిలో కలపడం ఎవరికీ సాధ్యం కాక పోవడం, తర్వాతి తరం వాడయిన భగీరథుడు గంగను ప్రార్థించడం, ఆ నదీమతల్లి ("మతల్లి" శ్రేష్ఠవాచకం) తాను వేగంగా భూమిపైకి ఉరికితే భూమి మీద ధ్వంసం పోతుందనడం, దానికి ఉపాయంగా శివుడొక్కడే తన వేగానికి తట్టుకునే వాడనడం, అంతట భగీరథుడు మళ్ళీ కొన్నివేల సంవత్సరాలు శివుణ్ణి గురించి తపస్సు చేయడం, శివుడు సరే ననడం, గంగావతరణం జరగడం, భగీరథుడు గంగానదిని పాతాళలోకానికి తీసుకొని పోయి సగర పుత్రుల భస్మరాశుల పై ప్రవహింపజేయడం, వారందరికీ స్వర్గప్రాప్తి కలగడం, మీకు తెలిసిందే. భగీరథప్రయత్నం అని ఇందుకనే భారతీయ భాషలలో నుడికారం ఏర్పడింది.

ఇంతకూ విష్ణుచరణముల నుండి వచ్చిన గంగాజలమును పవిత్రత కోసం తలకు రాసుకుంటాము. గంగాజలం పవిత్రమైనది. క్రిందపడితే మనం త్రొక్కుతాం, పాపం కదా అని కొందరు కుడిచేతి క్రింద ఎడమచేతిని దొప్పగా చేసి అడ్డం పెట్టడమో, కొందరు ఉత్తరీయమో, ఏమిటి కొంగో, చేతిరుమాలో కూడా ఎడమచేతి క్రింద నీటి చుక్కలు జారి భూమిపై పడకుండా అడ్డు పెట్టడం మనం చూస్తూనే ఉన్నాం.

కొందరంటారు తలపై తీర్థం గ్రహించిన తడిచేతిని రాసుకోవడం గంగాస్నానంగా భావించ కూడదా అని. ముందు స్నానం చేసి తర్వాత కదా తీర్థం పుచ్చుకోవలసింది. కానీ, ముందుగానే తీర్థం పుచ్చుకొని తర్వాత స్నానం చేయడమూ అనే సందేహం కూడా వస్తుంది. పుణ్యనదులలో స్నానం చేసేముందు కొందరు ఆ జలాన్ని కొద్దిగా చేతితో గ్రహించి, పుక్కిలించి, గట్టు మీదనే ఉమ్మివేసి (నదీజలంలో పడకుండా) మరీ స్నానానికి దిగుతారు. కానీ, నాకు తోచింది ఒక ముక్క మనవి చేస్తాను. మొట్టమొదటగా గంగను శిరస్సుపై ధరించిందెవరు? శివుడు. అంటే మనమంతా శివస్వరూప్పు (సరూప్పు)లము కావాలని. శివసరూపత అంటే ఏమిటి? సత్ చిత్, ఆనందమే. దానికి పాజిటివ్ నిర్వచనం లేదు. వ్యతిరేక నిర్వచనమే వుంది. ఉదా॥ ఆరోగ్యం అన్నదానికి నిర్వచనం ఏమిటి? కండలు పెంచుకోవడం కాదు. రోగం లేకుండా వుండడమే ఆరోగ్యం. అట్లాగే "అశివం" కానిది "శివం". "అశివం" అంటే దోషంతో కూడిన మనోవాక్కాయ కర్మలు. అవి క్రమక్రమముగా పోగొట్టుకోవాలనేదే చరణామృత గ్రహణ పరమార్థం. నేను అంటున్నాననికాదు. "మీరు మళ్ళీ బాగా ఆలోచించండి. క్రొత్త విషయం వుంటే "తెలుగుజ్యోతి" లో ప్రకటింపజేయండి.

**When you need to make the right move.**



Triveni Gurikar
Sales Representative
1236 Route 46
Parsippany, NJ 07054
201/335-6400 or 201/335-0118



DEGNAN BOYLE REALTORS
THE SIGN OF EXPERIENCE

# MADRAS PALACE

## RESTAURANT

NEW JERSEY'S FINEST
AUTHENTIC SOUTH INDIAN
VEGETARIAN CUISINE

**Catering Available for all Occasions**
**Private Party Room Available**

1380 OAK TREE ROAD
NEXT TO GREEN FARMS
ISELIN/NORTH EDISON, N.J.
(201) 283-1515

# శ్రీ అరవిందుల భావనలు — విశ్వ చైతన్యం —

శ్రీ వేమూరి
ఎస్. ఆర్. శర్మ
HYDERABAD-AP

ప్రతి వస్తువులోనూ ఒకానొక చైతన్యం వున్నది. ధ్యానం చేత మనం దానిని దర్శించవచ్చు. ఇళ్ళు, కార్లు, కుర్చీలు, బల్లలు - ఇట్లా ప్రతి వస్తువుకూ ఒకరకమైన వ్యక్తిత్వం వున్నది. ఈ భౌతిక వస్తువుల్లో వున్న చైతన్యం, ప్రాణం వున్న వాటల్లో మనకు తెలిసిన చైతన్యం వంటిది కాకపోవచ్చు. కానీ, స్థూల దృష్టికి కనపడకుండా దాగివున్న ఆ చైతన్యం నిజం కాదు అనడానికి వీలులేదు. అందుచేతనే భౌతికంగా వున్న ప్రతి వస్తువు పట్ల మనం పూజ్య భావం అలవాటు చేసుకుని, వాటిని దుర్వినియోగం చేయకుండా నిగ్రహంలో వాడుకోవాలి - అని బోధిస్తున్నారు శ్రీ అరవిందులు.

వారు ఇంకా ఇట్లా వివరించారు - సమస్త ప్రపంచమూ చైతన్యమయమే. ఈ అనుభూతి పొందాలంటే మనస్సుతో పాటు ప్రాణం, శరీరాల చైతన్యం కూడా నిద్రనుండి మేల్కొని అన్నింటిలోనూ వున్న ఏకత్వాన్ని గుర్తించటం అవసరం.

నిజానికి మన చుట్టూ వున్న జీవితాన్ని, ప్రపంచాన్ని ప్రశాంతంగా ఆలోకిస్తే ఏదో ఆనందం, ఆశ్చర్యం కలుగుతుంది. భూమి, ఆకాశం, నక్షత్రాలు, సూర్య చంద్రులు, చరాచరజీవకోటి ఇవన్నీ ఏదో ఒకదాని విచిత్ర విభిన్న రూపాలుగా మనకు స్ఫురిస్తాయి. ఆ ఏదో ఒకటి వీటన్నింటికీ ఆధారంగా వున్నదని దాని నుండే ఇన్ని రూపాలు, స్వభావాలు ఆవిర్భవిస్తాయి. స్ఫురిస్తుంది కానీ దాని రూప స్వభావాలు నిర్ధారించడం వీలుకాదు. ఎందుకంటే సర్వజగత్తును సృష్టించిందే మనస్సును కూడా ఆవిర్భవింపజేసింది. ఆ మూలశక్తి స్వరూప స్వభావాలను అజ్ఞానంలో వున్న మనస్సు అంచనా వెయ్యలేదు. నిరంతరం ఆ పరమసత్యాన్ని భావనద్వారా అందుకోటానికి సాధన చేయాలి. సాధన పురోగమించిన కొలదీ దానిలో ఏకత్వం అనుభవమవుతుంది. దాని ప్రభావం మనస్సు మీద, ప్రాణశక్తి మీద, శరీరం మీద పడుతూ వుంటుంది - అంటున్నారు అరవిందులు.

మానవులు తమ జీవిత లక్ష్యాలుగా ఏవేవో పెట్టుకుంటారు. రకరకాల విషయాల వెంటపడి అవి ఫలవంతాలు కావాలనే కాంక్షలో సాగుతూంటారు. కానీ, చివరకు ఏదో ఒక సమయంలో మానవునికి ఈ అన్నింటి వెనుక ఏదో ఒక విశ్వచైతన్యం, సత్యం వున్నదని, దానిలో ఏకమై దాని ప్రభావంలో జీవించడమే నిజమైన జీవితమని తెలుస్తూనే వున్నది. ఆ స్ఫురణనే నిరంతరం తనలో నిలుపుకునేందుకు కృషి చేయాలి. నీలోపలకు నువ్వు ప్రవేశించే సామర్థ్యం మీద అంతర్ స్ఫురణ ఆధారపడి వుంటుంది - అని హెచ్చరిస్తున్నారు అరవిందులు.

అయితే మనం ఏదైతే విశ్వచైతన్యం అని చెప్పుకుంటున్నామో, దాని తన్మయత్వంలో పడిన వ్యక్తి లౌకికమైన విషయములను విస్మరిస్తాడు కదా అని అనిపించవచ్చును. ఇదివరకు అట్లా కొంతవరకు జరిగివుండవచ్చును. కానీ అది సమగ్రమైన పద్ధతి కాదని గుర్తించడం జరిగింది. ఇప్పుడు మనం సాంఘికంగా, రాజకీయంగా, ఆర్థికంగా ఏవైతే ఉత్కృష్టమైన విలువలుగా గుర్తిస్తున్నామో, వాటికి మూలం ఆ విశ్వచైతన్యమే అనేది దానితో ఐక్యత సాధించిన వారికి అనుభవమవుతూనే వుంటుంది. ఆ ఉన్నత చైతన్య తత్త్వం ప్రకారం, సాంఘిక, రాజకీయ, ఆర్థిక విషయాలమీద తన ప్రభావాన్ని ప్రసరింపచేస్తూంటాడు. ప్రస్తుతం అస్తవ్యస్తంగా వున్న జీవితం, దివ్య జీవితంగా రూపొందడమంటే - మానవ సంబంధమైన ప్రేమ, ఆరాధన, కౌశలం వంటి ఉత్తమాంశాలను నశింపచేయడం కాదు. అవన్నీ శక్తివంతాలై, మహదానందంలో పూర్ణ వికాసం పొందేందుకు సహాయపడడమే ఆ పరిణామం - అని వివరించారు శ్రీ అరవిందులు.

— ఆకాశవాణి - హైదరాబాదు సౌజన్యంతో —

**SKYLINE**
**INTERNATIONAL TRAVEL CORPORATION**
307 East 44th Street, Suite 514
New York, NY 10017

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL
PROMPT & EXCELLENT SERVICE
COMPETITIVE AIR TRAVEL FARES

For More Information Please Call:
Mr. Vivian
Chairman

Tel: (212) 573-9016
(212) 370-9392
Tlx: (ITT) 4941370

Member of IATA

R.K. VIDEO DUB — PAL • NTSC • SECAM

PROFESSIONAL QUALITY CONVERSION OF VIDEO CASSETTE THROUGH:

**DIGITAL SYSTEM**

PAL to NTSC, NTSC to PAL, SECAM to NTSC, VHS, BETA, U-MATIC (3/4")




ASK FOR BELANI

**R.K. VIDEO DUB, INC.**

60-15 ROOSEVELT AVE., WOODSIDE, N.Y. 11377

(718) 639-2881 • (1-800) 851-8514

We have made it more convenient for you now. Just drop off your tape at SAM & RAJ in Jackson Heights. We will collect it, convert it and leave it at SAM & RAJ for you to pick up.

ASK FOR LILU SAM AND RAJ (718) 803-1013

WE DO VIDEO COVERAGE OF WEDDINGS

$35 — 1/2 Hour (min. 3 Hrs.)

**SPECIAL OFFER**

**GET $5 OFF**

Regular Price of $39.95 per tape up to 3 hours

WITH THIS COUPON

(Limit 1 coupon per conversion. Offer expires 7/31/88.)

EXTRA COPY $15 ONLY

## LAKSHMI PALACE

HOUSE OF QUALITY PRODUCTS

103 ROUTE 46 WEST, FAIRFIELD, NJ 07006

NEAR THE PARKING LOT OF DISCOUNT LIQUOR

- ★ SAREES
- ★ GROCERIES
- ★ COSTUME JEWELREY & SEMI-PRECIOUS STONES
- ★ 110 / 220 VOLTS SMALL APPLIANCES

VIDEO MOVIE RENTAL IN HINDI, TELUGU, TAMIL, MALAYALAM, KANNADA, PUNJABI, GUJRATI & BENGALI

VIDEO RENTAL OF MOVIES BY MAIL

24 kt GOLD BARS, BANGLES, COINS & CHAINS

STORE HOURS: WEEKDAYS 5 - 8 P.M., SAT. 12 - 6 P.M.

SUN. 12 - 5 P.M

(201) 227-3564

## Livingston Pediatrics

(Limited to infants, children & adolescents)

RAMALAKSHMI YERRAMILLI M.D.

*******************************************

VISIT OUR NEW OFFICE IN EAST BRUNSWICK, NJ

*******************************************

BY APPOINTMENT

345 LIVINGSTON AVE.
NEW BRUNSIWCK
NJ 08901

(201) 246-7171

85 BRUNSWICK WOOD DR.
EAST BRUNSWICK
NJ 08816

(201) 238-6644

WEEKEND AND EVENING HOURS AVAILABLE

# KAMALA ENTERPRISES

## INDIAN GROCERY STORE

(ROUTE 27)
251 FRENCH STREET
NEW BRUNSWICK, N.J.
08901

(201) 246-8262

Y.S. MURTHY

*Full line of Indo-Pak & West Indies Grocery
*Jewelry (Semi-Precious Stones, Crystals etc.
*Sarees, *Video Movies, Telugu, Tamil, Hindi, Malayalam, English - Rent from $1.00 a day
*Fresh Vegetables every week including

$$ CHECK SALE PRICES ON SELECTED ITEMS $$

OPEN SEVEN DAYS A WEEK
RAIN OR SHINE
STORE HOURS:
8:00 A.M. TO 8:30 P.M.

# నిగ్రహం

డియర్ బెటర్ హాఫ్. చాలా థాంక్సు బాబును కనినందుకు. మన ఇరువురి కోరిక నెరవేరింది కదూ. కాని నీకు ఆపరేషన్. నీవు ఎంత అవస్థ పేలియ్యావో ఊహించుకొనినపుడు స్త్రీ జాతి మీద ఎంతటి కర్కోటకునికైనా సానుభూతి కలుగుతుంది. నీకు కుట్లు విప్పి నొప్పి మానేవరకు- అంటే దాదాపు రెండు నెలలు మీ తల్లిగారింట్లోనే ఉంటావని చెప్పావు కదూ! అంతవరకు ఒంటరిగా నేనెలా గడపాలి డియర్? గత స్మృతులు నెమరువేసుకుంటూ అర్ధరాత్రి వరకూ అగచాట్లుపడవల్సిందేనా? నాకు ఇక్కడవంటకు చాలా ఇబ్బంది అవుతున్నది. అన్నట్లు మన ప్రక్కింటి నిసోకాల్డ్ కాలేజీకి వెళ్ళే సిస్టర్ ప్రియ వచ్చి కూర వండి పెడ్తున్నది. కాఫీ, అన్నం నేనే చేసుకుంటున్నాననుకో. మొన్నొకరోజు ఏమైందో తెలుసా. ఆ అమ్మాయి నాయనమ్మకు సీరియస్‌గా ఉందని టెలిగ్రాం వస్తే ఆమె తండ్రి తల్లి వెంబడే గ్రామం వెడ్తూ వారి ఇంటి తాళపు చెవి నాకిచ్చి వెళ్ళారు. కాలేజీ నుంచి ప్రియరాగానే సంగతి తెల్పి బెంబేలుపడి ఒంటరిగా ఆ ఇంట్లో వుంటే భయమేస్తుందని మన ఇంట్లోనే ఇద్దరికీ అన్నం వండింది. ఆ రోజు వర్షం. మన ఇంట్లోనే పడుకుంటానంటుంది. నాకు ఎటూ తోచలేదు, భోజనాలు ముగించాక ఒక గంటసేపు ఆ అమ్మాయి వాళ్ళ నాయనమ్మ జీవిత విశేషాలు చెప్పింది. వేరే రూంలో పడుకోమంటే భయమేస్తుందని మన బెడ్‌రూంలోనే మంచం వేసుకుని పడుకున్నది. నాకు నిద్ర పట్టదు. నిమిషానికి వేల ఆలోచనలు. అవతలికి పోయి పడదామనే ఉద్దేశంతో లైటు వేశాను. మంచంలో నిద్రపోతున్న ప్రియ. పైట తొలగి.... వర్ణించలేను. కూడదు కూడా. చెడు తలంపును కంట్రోలు చేసుకోలేక పోయా. ఆవిడ మంచం వద్దకు వెళ్ళాను. ఎందుకో అకస్మాత్తుగా ఆవిడ తండ్రి దీనావస్థలో నా కళ్ళ ముందు మెదిలాడు. వెంటనే తలుపు తీసుకుని బయటకు వెళ్ళి ఆకాశంలోకి చూస్తూ ఆలోచించసాగాను. నీ విక్కడ ఉన్నప్పుడు వాడగా మిగిలిన నిద్ర మాత్రలు అయిడియాకి వచ్చాయి. వెళ్ళి రెండు మాత్రలు వేసుకుని బలవంతంగా కళ్ళు మూసుకున్నా. తెల్లవారి లేచేసరికి టైం ఏడున్నర అయింది. ప్రక్కమంచం వైపుచూస్తే ప్రియ వెళ్ళిపోయింది. ఎనిమిదిన్నర వరకల్లా ఆమె తల్లి తండ్రి ముసలావిడకు నెమ్మదించడంతో వచ్చారు. నా కో-ఆపరేషన్‌కు కృతజ్ఞత తెలిపారు. కాని నేను పడిన బాధ వారికేం తెలుసు. ఈ ఉత్తరం ముట్టగానే నీవు ఏదో కొంపలు మునిగిపోతాయని బయలుదేరకు. నా మీద నీకు విశ్వాసం ఉంటుందని ఆశిస్తూ.

నీ డియర్
శంకర్.

సి.ప్రభాకర్‌రావు

## వీరుడు
(ఆఫ్రికా వీరగీతం)

ఆ యుద్ధ భూమిలో
నా చేతికిచ్చారో కపాలం
ముఖం కడుక్కోడానికి.
చర్మం వలిచి ఇచ్చారు
దేహం కప్పు కోవడానికి.
ఒక గొప్ప వాలుకమ బహూకరించారు
మాట్లాడుకొమ్మని.
ధైర్యం గల మగాళ్ళు
తెచ్చి ఇచ్చారు వేడి నెత్తురు
ముఖం కడుక్కోమని.
పొడుగాటి తోకను తెచ్చి
చీపురుగా ఉపయోగించమన్నారు.
అదీ యుద్ధమంటే
ఓడితేనేం గెలిస్తేనేం.

—డాక్టర్ ఆర్వీయస్.సుందరం

## మన (అమెరికా) నవ్వులు - పువ్వులు

1. సీతమ్మగారు ఫోనులో మాట్లాడటం మొదలు పెడితే కనీసం రెండు గంటలు మాట్లాడటం అలవాటు. ఒకరోజు ఆవిడ 15 నిముషాల్లో ఫోనులో సుత్తికొట్టడం మాని వేయడం చూసి, ఆవిడ భర్త ఆశ్చర్యంతో: "ఏమిటోయ్! ఇవ్వాళ ఇంత తొందరగా ఫోను పెట్టేశావు ఏం??" అడిగాడు. వెంటనే సీతమ్మగారు "అది ఏముందండీ!! అది WRONG NUMBER!!!" అంది???

* * *

2. కుటుంబరావు గారు హడావిడిగా ఇంట్లోకి వస్తూ భార్యతో:- "చూశావా? బయట మ్యునిసిపాలిటీ వాళ్ళు కుక్కలను పట్టుకొని వెళ్తున్నారు....." వెంటనే ఆయన భార్య:- "అందుకే కదండీ! మిమ్మల్ని బయటకు వెళ్ళకండి అన్నది."

— చలపతి మానికొండ
FLUSHING, NEWYORK.







రంగారావుకి జేబులో ఎప్పుడ ... ్రం టుంది. అలాగని అతడు దొంగ, హంతకుడు కాదు. ఆ కత్తిని సుబ్బరాజు కోసం అతడు ప్రత్యేకించాడు.

రంగారావుకి పదేళ్ళ వయసప్పుడు సుబ్బరాజు రంగారావు తండ్రి చలపతిని రక్తం వచ్చేలా కొట్టి పనిలోంచి తీసేశాడు. చలపతిది పద్దులు రాసే వుద్యోగం. తప్పుడు లెక్కలు రాసి డబ్బు కాజేశాడని సుబ్బరాజు అనుమానం.

చలపతి సుబ్బరాజు కొట్టినందుకు కాక పని పోయినందుకు ఏడ్చాడు. ప్రతీకారంతో కాక అవసరార్థం కష్టపడి పరిశోధించి పద్దు పుస్తకంలో తప్పుడు లెక్కలు రాసి ఋరికించినవాడు సుబ్బరాజు బావమరిదేనని రుజువు చేశాడు.

సుబ్బరాజు బావమరిది మళ్ళీ అలాంటి పని చేయొద్దని మందలించి చలపతిని మళ్ళీ పనిలోకి తీసుకున్నాడు.

ఒకే తప్పుకు ఒకే మనిషి ఇద్దరు వ్యక్తులకు వేర్వేరుగా శిక్షలు విధించడం రంగారావు కళ్ళారా చూశాడు. తండ్రి దగ్గర ఆవేశంతో మండి పడ్డాడు. చలపతి వాణ్ణి సముదాయించి, 'మనకు మంచి జరిగితే సంతోషించాలి. చెడు జరిగితే సహించాలి. ఇదే సమాజన్యాయం' అన్నాడు.

''ఎందుకని?'' అన్నాడు రంగారావు.

''మనం శక్తిహీనులం'' అన్నాడు చలపతి.

ఈ మాటల్ని రంగారావు తప్పుగా అర్థం చేసుకున్నాడు. వాడు చిన్నప్పట్నించీ చదువు శ్రద్ధ మాని కండలు పెంచడం మొదలెట్టి అల్లరి చిల్లరిగా తిరగసాగాడు. వాడి వల్ల ప్రయోజనం ముందనుకునేవారు వాడి చేత అల్లరి పనులు చేయించి ప్రయోజనం పొందేవారు. వాడికి తగిన ప్రోత్సాహాన్నిస్తూ అండగా వుండేవారు.

ఆ విధంగా సినిమాథియేటర్ల వద్ద బ్లాకులో టిక్కెట్లు అమ్మడం లాంటి ప్రజామోదం పొందిన నేరాలు చేస్తూండేవాడు రంగారావు. ప్రతి నెలా వాడి సంపాదనే ఎక్కువగా వుండేది. చలపతి దీనికి సంతోషించక ఒక్కగానొక్క కొడుకు చెడిపోతున్నాడని బాధ పడే వాడు.

రంగారావు తండ్రితో, ''ఒక్కసారి సుబ్బరాజును రక్తం వచ్చేలా కొట్టాలనుంది. నువ్వందు కొప్పుకుంటే ఆ తర్వాత మంచి బుద్ధిగా వుంటాను'' అన్నాడు.

చలపతి అందుకొప్పుకోలేదు. కదా!

రంగారావు మాటలన్నప్పుడు వాడి వయసు పదిహేను!

ఆరోజే వాడో కత్తి కొన్నాడు. తల్లి వాడి జేబులో కత్తి చూసి, ''అదెందుకురా?'' అని భయంగా అడిగితే—

''నాన్న మాటలు నా ఆవేశాన్ని చంపుతున్నాయి. ఆయన్ని బాధ పెట్టలేక నేను సుబ్బరాజును కొట్టడం లేదు. కానీ ఏదో ఒక రోజున నా ఆవేశం బద్దలవుతుంది. అప్పుడు నేను సుబ్బరాజును కొడతాను. కానీ వాడి వళ్ళంతా కొవ్వుపట్టి వుంది. ఎన్ని కొట్టినా ఆ కొవ్వును చీల్చుకుని రక్తం బైటకు రాదు. మనిషిని కొట్టాక ఎంతో కొంత రక్తం కళ్ళ చూడాలి. అందుకే ... '' అన్నాడు రంగారావు.

''దెబ్బతిన్న నాన్నకు లేని పగ నీ కెందుకురా?'' అంది తల్లి భయంగా, బాధగా.

''దెబ్బకు దెబ్బ ఏదో రోజున తగుల్తుందని సుబ్బరాజు లాంటివాళ్ళకు తెలియక పోతే ...ఎలా?'' అన్నాడు రంగారావు ఆవేశంగా.

అప్పట్నించీ వాడావేశపడుతూనే వున్నాడు కానీ అది బద్దలవడం లేదు. అలాంటి రోజు రెండేళ్ళ తర్వాత వచ్చింది.

ఆరోజు సుబ్బరాజు దుకాణం ముందు జనం గుమికూడి వున్నారు. రంగారావు జనాన్ని తప్పించుకుని ముందుకు వెడితే—

సుబ్బరాజు ఓ కుర్రాణ్ణి గొడ్డును బాదినట్లు బాదుతున్నాడు.

''ఏమిటీ అత్యాచారం;'' అన్నాడు రంగారావు.

జనం వులిక్కి పడ్డారు. సుబ్బరాజు వులిక్కి పడ్డాడు. '' నువ్వు మనిషివా, పశువ్వా;'' మళ్ళీ అన్నాడు రంగారావు.

సుబ్బరాజు రంగారావుని గుర్తుపట్టి,'' ఏం జరిగిందో తెలుసు కోకుండా మాటలు విసరకు. వీడి మీద నమ్మకముంచి గల్లాపెట్టె అప్పగిస్తే పది రూపాయిలు కొట్టేశాడు....ఈ రోజు పదయింది. రేపు వందవు తుంది... ఒక్క సారి బుద్ధిచెప్పకపోతే...''అంటూండగా మళ్ళీ ఆవేశం వచ్చి భుజం మీద పని వాణ్ణి పిడి గుద్దు గుద్దాడు.

''ఒక వేళ పది రూపాయిలు వాడు తీయలేదని రుజువైందనుకో అప్పుడు నువ్వు మళ్ళీ అమాయకులను కొట్టకుండా గుర్తుండేలా నీకే శిక్ష విధించాలి?'' అన్నాడు రంగారావు.

చుట్టూచేరి చోద్యం చూస్తున్నవాళ్ళలో ఒకడు, ''ఎవరివయ్యా నువ్వు, దొంగ వెధవల్ని సపోర్టు చేస్తావు'' అన్నాడు.

రంగారావు జనాన్నుద్దేశించి,''అయ్యా! మీరు చోద్యం చూడ్డాని కొచ్చారు. అలా చూస్తూ నిలబడండి. సాటి మనిషి హింసకు గురవుతూంటే కలగ జేసుకునే కొత్త అలవాటు మీరు చేసుకోకండి...''

అని సుబ్బరాజుతో, ''నీ గల్లా పెట్టెలో పది రూపాయిలు మాయమయ్యాయి. ఈ కుర్రాణ్ణే నువ్వు నమ్మనంటున్నావు కదా! అలాగే ఈ కుర్రాడు నన్ను నమ్మి ఓ గంటలో ఇచ్చేస్తాననంటే పది రూపాయిలు అప్పుగా నాకిచ్చాడు. అని తిరిగి ఇవ్వడానికే వచ్చాను....'' అంటూ పది రూపాయిల నోటు తిరిగి ఇచ్చి సుబ్బరాజుని సాచి లెంపకాయ కొట్టాడు.

ఆ తర్వాత అంత మంది జనం చూస్తుండగా రంగారావు సుబ్బరాజుని చావ గొట్టాడు. కండలు తిరిగిన బలిష్టమైన వాడి శరీరం చూసి చాలా మంది వాణ్ణాపడానికి భయ పడ్డారు.

కసితీరా సుబ్బరాజుని కొట్టేక, ''ఇంత కొట్టినా బట్టలు చిరిగాయి తప్ప వళ్ళు నలగ లేదు నీకు. నీ కొవ్వు చీల్చుకుని రక్తం బైటకు చిమ్మేలా చేస్తానుందు'' అంటూ రంగారావు జేబులోంచి కత్తి తీశాడు.

చుట్టూ వున్న జనం నివ్వెర పోయారు. సుబ్బరాజు రక్షించండి అని అరవడానికి బదులు, ''నన్నేం చేయకు'' అని రంగారావుని వేడుకున్నాడు.

''ఏ చెయ్యి అమాయకుడ్ని కొట్టడానికి లేస్తోందో దాన్ని శాశ్వతంగా చచ్చు పడేలా చేస్తాను'' అంటూ రంగారావు చేతిమీద గట్టిగా పొడిచాడు.

రక్తం చివ్వున చిమ్మింది.

వాడింకా ఎన్ని పోట్లు పొడిచాడో కానీ విషయం తెలిసి ఎక్కడో పద్దులు రాస్తున్న చలపతి అక్కడికి పరుగున వచ్చి అడ్డుపడి సుబ్బరాజుని రక్షించాడు.

''దెబ్బతిన్నవాళ్ళు నిన్ను క్షమించి రక్షించవచ్చు. కానీ వాళ్ళ బిడ్డలు సహించరు. నీ అక్రమాలు తరతరాలు కొనసాగవు. గుర్తుంచుకో'' అంటూ రంగారావక్కణ్ణించి నిష్క్రమించాడు.

* * * * * *

రంగారావు కటకటాల వెనుక వున్నాడు.

కటకటాల కివతల రంగారావు తల్లి దండ్రులు కన్నీళ్ళతో వాణ్ణే చూస్తున్నారు.

''మొత్తం మీద జైల్లో అడుగు పెట్టావు. ఇదింతటితో ఆగుతుందను కోను...'' అన్నాడు చలపతి.

''మూడు నెలలేగా!'' అన్నాడు రంగారావు నిర్లక్ష్యంగా.

''జైలు కెళ్ళడం అవమానంగా లేదట్రా నీకు!'' అంది తల్లి.

''నేను చేసిన నేరానికి అయిదేళ్ళ శిక్ష పడాల్సింది.



# జాతినిర్మాతలు

కొవ్విడి నాగ శమంతకమణి

పే దరికం ఓడుతున్న ఇల్లు. అరుగుపై పాఠం చెబుతున్న పరమేశ్వరంగారు ఆ ఇంటి పేదరికానికి ప్రతినిధిలాగా ఉన్నారు. ఎలిమెంటరీ స్కూల్ టీచర్‌గా పనిచేసి రిటైరైనపరమేశ్వరం గారి ప్రస్తుత వ్యాపకం అది.

"నమస్కారం మేస్టారూ!" పలకరింపుకు తలెత్తి చూశారు- పరమేశ్వరంగారు. నలుగురైదుగురు యువకులు ఇంటిముందు గేటు తీసుకుని లోపలికి వస్తున్నారు. ఎవరా అని ఆయన పరకాయించి చూస్తుండగానే వాళ్లు లోపలికివచ్చారు. వాళ్లెవరో తెలియక పోయినా, "రండి నాయనా, రండి" అంటూ వాళ్లని ఆహ్వానించి, వచ్చిన వాళ్లని కూర్చోమనడం కోసం అటూ ఇటూ చూశారు తబ్బిబ్బుపడుతూ. ఆయన ఇబ్బందిని గ్రహించి వాళ్లు అక్కడే ఆఅరుగుమీదనే కూర్చున్నారు. "అయ్యయ్యో, మీ బట్టలు పాడవుతాయి నాయనా" అని ఆయన నొచ్చుకుంటూ అంటున్నారే కాని, కుర్చీలలాంటి వేమీ ఆ పరిసరాలలో లేవని వచ్చినవాళ్లకి అర్థం కావడానికి ఎంతో సేపు పట్టలేదు. "ఫర్వాలేదు మేస్టారూ! మీరలా కూర్చోండి. మీతో ఒక్కమాట మాట్లాడి వెళ్లిపోదామని వచ్చాం"- అన్నారు వాళ్లు.

అంతవరకూ మేస్టారి ట్యూషన్ పిల్లలు ఆసక్తిగా వచ్చిన వాళ్లనే చూస్తున్నారు. మేస్టారు పిల్లల్ని పంపించేసి, "ఇప్పుడు చెప్పండిబాబు మీరువచ్చిన పనేమిటో!" అన్నారు. వాళ్లలో ఒకతను మాట్లాడాడు. "మేస్టారూ!

మేమంతా ఎలిమెంటరీ స్కూల్లో మీ దగ్గర చదువుకున్న మీ పాత విద్యార్థులం, మీరు నేర్పిన విద్య, విజ్ఞానం మా జీవితాలకు ఎంతో వెలుగునిచ్చింది. మీ దయవల్ల బాగా చదువుకుని ఉద్యోగస్థులమై వృద్ధిలోకి వచ్చాము. మీలాంటి మేస్టారి దగ్గర చదువుకోవడం మా అదృష్టం. ఇప్పుడు మీరు రిటైరైన సందర్భంగా మేమంతా కలిసి మీకు సన్మానం చేయాలని అనుకుంటున్నాము. మీరు దీనికి అంగీకరించాలని కోరడానికి వచ్చాం".

ఆ మాటలు విని నవ్వేశారు మేస్టారు. "ఎందుకు బాబూనాకు సన్మానం? నావిధి నేను చేశాను. ప్రతిఫలంగా జీతం పుచ్చుకున్నాను కాని ఊరికే చెయ్యలేదు కదా? ఇక నాకు సన్మానమెందుకు?"

"మేస్టారూ! జీతం పుచ్చుకుని చేసినా మీరు మీ విధి నిర్వహణ చాలా ఆదర్శప్రాయంగా చేశారు. మీ వృత్తే దైవంగా భావించి అంకితభావంతో నిర్వహించిన మీలాటి ఉపాధ్యాయులకు ఎంత జీతం ఇచ్చినా ఆ ఋణం తీరేది కాదు. మీరు చేసిన సేవలో ఈ జీతాలు ఏపాటి? ఉపాధ్యాయులు జాతి నిర్మాతలని ఉపన్యాసాలు చెప్పడమే గాని, ఈ రాజకీయ నాయకులు, ప్రభుత్వం వాళ్లకి ఒరగ బెడుతున్నదేముంది? భావి పౌరులను తీర్చిదిద్దడం కోసం ఎంతో కృషిచేసి, దేశానికి ఎంతో ఉపయోగ పడుతున్న ఉపాధ్యాయులు పేదరికంలోనే మగ్గిపోతున్నారు. ఈ ఆదర్శాలు మాటలవరకే గాని, చేతలలోకి రావడం లేదు మేస్టారూ! కబుర్లు చెప్పే ఆచరణ శూన్యులైన ఈ నాయకుల కంటె, ఒక ఉపాధ్యాయుడు దేశానికి ఎక్కువసేవ చేస్తున్నాడని, ఎక్కువ ప్రయోజన కారి అని చెప్పాలి. అందుకే మా మేస్టారిని మేము సన్మానించి మా కృతజ్ఞతలను తెలియజేసుకోవాలనుకుంటున్నాం"- సిన్సియర్‌గా రవి చెబుతున్న మాటలను మేస్టారు కాదనలేక పోయారు.

** ** **

సన్మానం తేదీ నిశ్చయమైంది. రవి ఆ విషయం చెప్పడానికి మేస్టారి ఇంటికి వచ్చాడు. బైట ఎవరూ కనిపించక పోవడంతో, "మేస్టారూ!" అని పిలిచాడు. "ఎవరు?"అంటూ బయటికి వచ్చారు మేస్టారు. ఇద్దరూ అరుగుమీద కూర్చున్నారు.

"మీకు సన్మానం తేదీ తెలియజేసి, మరోసారి గుర్తు చేసి వెడదామని వచ్చాను మేస్టారూ!" అన్నాడు రవి.

"అలాగా?" అన్నారు మేస్టారు నిరుత్సాహంగా. ఆయన ముఖం ఎందుకో పీక్కుపోయి ఉంది. మనిషి చాలా దిగులుగా కనబడుతున్నారు.

"అలా ఉన్నారేం మేస్టారూ?" అన్నాడు రవి.

మేస్టారు సమాధానం చెప్పలేదు. అతని ముఖంకేసి నిస్సహాయంగా చూశారు. అది నోరులేని బక్కచిక్కిన ఆవు చూపులా దీనంగా అనిపించింది రవికి. ఆయన ఏదో విషయం నోరువిప్పి చెప్పలేక బాధపడుతున్నారని తోచింది. ఆయన బాధేమిటో అంతుపట్టలేదు. కానీ తెలుసుకొని ఆయన్ని ఊరడించాలని అతని మనసు తహతహ లాడింది.

"మేస్టారూ! మీరు దేనికో బాధపడుతున్నట్లున్నారు. నన్ను పరాయివాడిగా భావించక మీ ఇబ్బందేమిటో చెప్పండి" అన్నాడు రవి. అప్పటికీ మేస్టారు మాట్లాడ తనకి చెప్పడానికి సందేహిస్తున్నారని అర్థమైంది రవికి. ఆ వృద్ధుడి దైన్యం చూస్తుంటే జాలికలిగింది. రవి మేస్టారి చేతిని తన చేతిలోకి తీసుకున్నాడు. "సందేహించకండి మేస్టారు! నన్ను

భావించి నిస్సం

డి" అనునయం ఆప్యాయం గా అన్నాడు.

ఒక్కసారి అటూఇటూ చూసి రవిచేతులు ప్రాధేయ పూర్వకంగా పట్టుకున్నారు మేస్టారు. "బాబూ!నాకొక్క ఉపకారం చేసిపెడతావా?" అంటున్న ఆయన కళ్లలో గిర్రున నీళ్లు తిరిగాయి. రవికి చాలా బాధ కలిగింది.

"అదేమిటి మేస్టారూ? మీరంతగా బాధపడాలా? మొహమాట పడకుండా విషయమేమిటో చెప్పండి" ఆదరంగా అన్నాడు రవి.

"కానీ నేనిలా అడిగినందుకు నన్ను అన్యథా భావించవు కదా బాబూ? నేనిలా అడిగినట్లు కూడా ఎవరితోనూ అనవద్దు బాబూ."

"మీరు అంతగా చెప్పాలా మేస్టారూ? సంకోచించక చెప్పండి!" అన్నాడు రవి.

తలదించుకుని నేలచూపులు చూస్తూ చెప్పలేక చెప్పలేక చెప్పారు మేస్టారు.

"బాబూ! నాకిప్పుడు సన్మానం చేస్తామంటున్నారు మీరు. అదీచాలా పెద్దఎత్తున తలపెట్టామంటున్నారు. దానికి ఫంక్షన్ హాల్‌కి అద్దె అని, దండలని, మైక్‌లని, లైటింగ్‌కని ఇలా చాలా ఖర్చవుతుంది కదా? మీరేమీ అనుకోనంటే, ఈ నిర్భాగ్యుణ్ణి క్షమించి, మీరు ఖర్చు పెట్టదల్చుకున్న ఆడబ్బేదో నాకిప్పించండి బాబూ! మీ పేరు చెప్పుకుని కొన్నాళ్లైనా నేనూ నా కుటుంబం రెండుపూటలా అన్నం తింటాము. ఇన్నాళ్లా ఉద్యోగం చేసినా, నా శక్తి అంతా ధారపోసి చదువు చెప్పేనేకాని, పైసామిగల్చలేకపోయాను బాబూ!కుటుంబ అవసరాలు, భార్యజబ్బు, పిల్లల ఖర్చులు నా జీతాన్నీ, జీవితాన్నీ పీల్చేశాయి. ఇప్పుడు నేను రిటైరై, ఈ ఒక్కనెలా జీతం రాలేదు. మాకు తినేందుకు తిండికూడాలేదు. నా పెన్షన్ ఎప్పటికి వస్తుందో తెలియదు. చదువుకున్న పిల్లలకి ఉద్యోగాలు లేవు. వాళ్లకి అప్లికేషన్‌లకి కూడా డబ్బివ్వలేని పరిస్థితిలో ఉన్నాను బాబూనేను. మీ ఉత్సాహాన్ని పాడు చేస్తున్నందుకుఏమీ అనుకోవద్దు నాయనా!" మేస్టారి కంఠం రుద్ధమైంది. కళ్లవెంట అశ్రువులుజలజల కారిపోతున్నాయి.

---

కానీ నా శ్రేయోభిలాషులు గలగ జేసుకొని మూణ్ణెల్లకు తగ్గించారు. ఇందుకు నేను గర్వ పడాలి..."అన్నాడు రంగారావు.

"నీ శ్రేయాభిలాషులు మంచి వాళ్ళు కారు. సమాజానికే చీడపురుగులు...

"నాన్నా! దెబ్బలు తింటూ చీడ పురుగుల్ని నువ్వు సహిస్తున్నావు. దెబ్బ తీయడానికి చీడ పురుగుల్ని నేను సహిస్తాను. చీడ పురుగుల్ని సహించడం తప్ప నప్పుడు నాకు నీ పద్ధతి కంటే నా పద్ధతే మేలనిపిస్తుంది...

"నీ పద్ధతిలో ఏం సాధించావురా? ఆ సుబ్బరాజు కేం సుఖంగా వున్నాడు. నువ్వే జైలు పాలయ్యావు... ఏడ్చింది తల్లి.

"సుబ్బరాజుని ఎముకలు విరిగేలా కొట్టాను. రక్తం వచ్చేలా పొడిచాను. సుఖంగా ఎలా వుంటాడు? వాణ్ణి హాస్పిటల్లో చేర్చలేదా?" అన్నాడు రంగారావు.

"చేర్చారు. తుంటి ఎముక విరిగింది. ఆర్నెల్లు హాస్పిటల్లో బెడ్‌మీద వుండాలిట..!"అన్నాడు చలపతి.

"చూశావా అమ్మా! నేనీ జెయిల్లో వుండేది మూణ్ణెల్లే! కానీ ఆ సుబ్బరాజు హాస్పిటల్లో వుండేది ఆర్నెల్లు... నేనేంసాధించ లేదంటా వేమిటి?"అన్నాడు రంగారావు ఉత్సాహంగా.

చలపతి, భార్యా అవాక్కై వాడి వంకే చూస్తూండి పోయారు. వాడు జైలు నుంచి తిరిగి రాకుండా వుంటే బాగుణ్ణు అనుకున్నారు.

# JYOTHI SILKS & SAREES

889 Edwards Road, Suite D23
Parsippany, NJ 07054
(201) 882-2829

Importers & Retailers

SILK SAREES * SILK SAREES * SILK SAREES

Pure Mysore Silk, Zari, Crepe, Plain & Printed Sarees

EVERY SAREE COMES WITH A BLOUSE PIECE

*****

*AND ALSO*

*Custom Made 22K Gold Jewelry*
*Made to Order As Per Samples*

# Sari Emporium

**A UNIQUE SARI AND FABRIC STORE**

Serving Central New Jersey

WHERE EVERYDAY IS A SALE DAY

**Save upto 40%**

16 Marconi Avenue
1341 Corner Oak Tree Road
Iselin, NJ 08830
**(201) 283-4768**

§ Exit 131 off Garden State Parkway-Left at light - First Left Turn - Right at the Light Two Blocks and make a left and find the store at the right shopping center.


THE TELUGU FINE ARTS SOCIETY, INC.

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
P. O. Box 11104, New Brunswick, NJ 08906.

Telugu Fine Arts Society

తెలుగు కళాసమితి

## MEMBERSHIP APPLICATION FORM

19___(New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last ____________ First

CHILDREN/: DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ________________________ No. Street
________________________ City State/Zip Code

PHONE: ____________ Home ____________ Office

OCCUPATION: ____________ Member's ____________ Spouse's

I do not have any objection to publish my name/spouse's name/ children's names/chilrdren's ages/dates of birth/address/phone number/my occupation/spouse's occupation/ in TFAS annual directory. (PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:____________________ DATE:__________

MEMBERSHIP: ( ) LIFE $125 ( ) FAMILY $20/YR
( ) SINGLE $15/YR ( ) STUDENT $10/YR

**Please make checks to TELUGU FINE ARTS SOCIETY and mail along with duly completed application form to:**
**TFAS, P.O. BOX 11104, NEW BRUNSWICK, NJ 08906.**

Children of the members automatically become members of the TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

Telugu Jyothi is being sent every month to the members of the Telugu Fine Arts Society by THIRD CLASS BULK MAIL. The US Postal Authorities tell us that it normally takes one to three weeks to deliver. We cannot afford to send it by First Class Mail as it costs about $0.85 per issue. **The Post Office will not redirect the Third Class Mail unless specific instructions are given to the mail person.** When the magazine is returned to (as we have specified that the address correction is requested) TFAS is charged $0.30 -$0.45 for each such returned issue. **Therefore it is imperative on the part of the members to send in their CHANGES IN ADDRESSES AS SOON AS THEY ARE AVAILABLE.** Telugu Jyothi is the only Telugu Magazine published in the United States and distributed nationally to all members since 1984 without fail. Please help us to help you.

Change in Address:
Name:____________________
Address:____________________

City/State/Zip Code____________________

# ప్రజాకవి పోతన

అందవోలు రామమోహన్.
JAMSHEDPUR, INDIA

భాగవతం ఆంధ్రుల భాగ్యపరిపాకమని కీర్తించబడింది. అందులో ఒకటి రెండు పద్యాలైనా కంఠస్థం రాని ఆంధ్రుడు లేడంటే అతిశయోక్తి కాదు. అంతగా ప్రజాదరణ పొందడానికి కారణం పోతన భక్తి, అతని కవితాశక్తి, లోకజ్ఞానం అనిపిస్తుంది. కావ్యాలను శృంగార రసభరితం చేసి వాటిని రాజులకో, మంత్రులకో, శ్రీమంతులకో అంకితం చేసి వారిచ్చిన "పురంబులు, వాహనంబులు, సొమ్ములు కొన్ని పుచ్చుకొని" తుచ్ఛమైన జీవితం గడపననీ, పురుషోత్తముడైన శ్రీహరికే సమ్మతితో భాగవతాన్ని అంకితం చేస్తాననీ చాటిన మహాభక్తుడు పోతన. దారిద్ర్యంలో కొట్టుమిట్టాడుతున్నా తన కవితా కన్యని మనుజేశ్వరాధములకమ్మ నిరాకరించి కాలానికే ఎదురీద సాహసించిన మహామనీషి. "కాటుక కంటినీరు చనుగట్టు పయిన బడ" శారదాదేవి పోతనామాత్యుడికి కనపడటం, అతడు "నిను నాకటికిన్ గొనిపోయి అళ్ళ కర్ణాట కిరాట కీచకుల కమ్మ"నని ఆమెను ఓదార్చి పంపటం నిజమైనా కట్టుకథ అయినా పోతన మనః ప్రవృత్తికి అద్దం పడుతుంది. ఉదంతం విన్నవారి హృదయం ద్రవిస్తుంది.

ఆంధ్ర మహా భాగవతం రచింపబడి యీనాటికి అయిదు వందల సంవత్సరాలు పూర్తియినాయి. ఆంధ్ర దేశంలో పలుచోట్ల, విశేషించి పోతన జన్మస్థలమైన వరంగల్లు జిల్లా బమ్మెర గ్రామంలో ఆయన సంస్మరణార్థం ఉత్సవాలు జరుగుతున్నాయి. భాగవత రచనతో పోతన కూడా వేమనలాగే ప్రజాకవిగా రూపొందాడు. ఆయన పద్యాలలో కొన్ని కేవలం పద్యాలుగానే కాకుండా భక్తిరసానికి చిహ్నాలుగా, మాధుర్యానికి మారుపేరులుగా, లోకజ్ఞానానికి ప్రతీకలుగా, లోకోక్తులుగా, భళోక్తులుగా తెలుగు హృదయాలలో చెరగని ముద్ర వేసి శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నాయి. తెలిసో తెలియకో సందర్భానుసారంగా పోతన పద్యాన్ని ఉటంకించడం మనందరికీ సర్వ సామాన్యం. ఎవరైనా ఇంటికి వచ్చినప్పుడు మనం "ఊరక రారు మహాత్ములు" అంటాం. అయితే ఈ మాట చిత్తశుద్ధితో అన్నా లేక వ్యంగ్యార్థంతో అన్నా ఇది పోతన పద్యపాదం అన్న విషయం చాలా తక్కువమందికే తెలుసు! ఇలా ప్రజా జీవితం లోకి చొచ్చుకొని పోయిన కవి పోతన. స్వభావంగా భక్తుడైన పోతన భగవత్ప్రేరితుడై భాగవత రచనకు పూనుకొన్నాడు. తత్ఫలితంగా లభించింది కేవలం కైవల్యమే కాని కాసులు కాదు. అందుకే –

> "పలికెడిది భాగవతమట
> పలికించు విభుండు రామభద్రుండట నే
> పలికిన భవహరమగునట
> పలికెద వేరొండు గాథ పలుకగ నేలా"

అన్నాడు – "తన కథ తానే నా నోట పలికించుకుంటాడు విభుడు. అంతే కాని నేను మాత్రం నిమిత్తమాత్రుడనే" అనే వేదాంత ధోరణిలో తాను చెప్పబోయే భాగవతం "వేద కల్పవృక్ష విగళితమై శుకముఖ సుధాద్రవమున మొనసియున్న ఫల"మని వర్ణించాడాయన. వేదమనే కల్పవృక్షాన్నించి జారి పడిన ఆ ఫలం నేలమీద పడకుండా చిలుక నోట్లో పడిందట. మన పురాణాల్లో చాలా భాగం శుకమహర్షి నోట్లోనించి వెలువడినవే. అందుకే వాటికి మాధుర్యం వచ్చింది, చిలుక కొరికి చూసిన పండు తియ్యగా ఉండటం లోకవిదితం కదా. ఈ సత్యాన్ని ఒక చక్కని శ్లేషతో ప్రయోగించి ఎంతటి మధురమైన భావం పుట్టించాడో చూడండి.

భాగవతం పురాణమే అయినప్పటికీ పోతన చేతిలో కాంతా సమ్మితమైన కావ్యంలా నడిచింది. ప్రధానమైనది భక్తిరసమే అయినా తక్కిన రసాలన్నీ ఉచిత రీతిలో పోషించబడి నవరసభరితంగానూ, సర్వాంగ సుందరంగానూ వెలసింది. ప్రహ్లాద చరితము, గజేంద్ర మోక్షము, వామన చరిత్రము, కుచేలోపాఖ్యానము మొదలైనవి ఏ కథకాకథ స్వతంత్ర కావ్యాలుగా నానాలంకార శోభలతో రాణించాయి. పోతన జన్మస్థలం గురించి, ఆయనకు శ్రీనాథుడితో గల సంబంధ బాంధవ్యాల గురించి పండితులలో అభిప్రాయ భేదాలున్నాయి. ఆయన వరంగల్లు జిల్లాలోని బమ్మెర గ్రామస్థుడనడానికి చారిత్రకంగా ఆధారాలు దొరికాయి. కాని శ్రీనాథుడికీ ఇతడికీ బావమరదుల సంబంధం మాత్రం కట్టుకథే అనిపిస్తుంది. పోతన ఎక్కడ పుట్టినా తెలుగు తల్లికి ముద్దుబిడ్డ. ఎవరి బంధువైనా ఆంధ్రులందరికీ ఆపద్బాంధవుడు.

> "మందార మకరంద మాధుర్యమున దేలు
> మధుపంబు వోవునే మదనములకు"

అన్న పద్యానికి తన్మయంతో తల వూపని ఆంధ్రుడు లేడు.

> "కమలాక్షు నర్చించు కరములు కరములు
> శ్రీనాథు వర్ణించు జిహ్వ జిహ్వ"

అన్నది కలకాలం తెలుగు జిహ్వలపై నిలిచిపోతుంది.

" చేతులారంగ శివుని పూజింపడేని
నోరు నొవ్వంగ హరికీర్తి నుడువడేని
దయయు సత్యంబులోనుగా దలపడేని
కలుగ నేటికి తల్లుల కడుపుచేటు "

అని నోరారా చదువుకుంటారు తెలుగువారు. ఇటువంటి పద్యాలలో భక్తి, రక్తి, కవితాశక్తి, లోకోక్తి పుష్కలంగా కనిపిస్తాయి.

" అంబుజోదర దివ్య పాదారవింద చింతనామృత
పానవిశేష మత్తచిత్తమేరీతి నితరంబు చేరనేర్చు "

- అనటంలో ఎంతటి ఆత్మవిశ్వాసం వుందో చూడండి! శరీరము, మనస్సు సంపూర్ణంగా భగవత్ కైంకర్యానికి వుపయోగించినప్పుడే వాటికి సార్థకత.

" జీకి చింతన లేని విబుధుండు విబుధుడే
పాదయుగము తోడి పశువుగాక. "

- అని సిద్ధాంతీకరించాడు భక్తుడు. అంతే కాక తెలుసునకలయే భక్తిపారవశ్యంలో కూడా దయను, సత్యాన్ని మరువద్దన్నాడు. మరొకచోట -

" నీ పాద కమల సేవయు.....
నితాంత అపార భూతదయయు "

తనకు దయసేయుమని ఆ పురుషోత్తముని అర్థించాడు. ఋజువర్తనానికి మార్గదర్శకుడయ్యాడు. పైగా ఈ గుణ సంపద లేనివారు "తల్లుల కడుపు చేటు" అని అచ్చ తెలుగులో నసాళానికి అంటేట్టుగా చీవాట్లు పెట్టాడు! మరొక చిత్రమేమిటంటే శివకేశవుల అద్వైతాన్ని ఆ పద్యంలో చక్కగా ప్రతిపాదించి తన సంఘసేవాతత్పరతను చాటుకున్నాడు.

" పానీయంబులు ద్రావుచున్, గుడుచుచున్ భాసిం
చుచున్ హాసలీ
లానిద్రాదులు సేయుచున్ తిరుగుచున్ లక్షించుచున్ సంతత
శ్రీనారాయణ పాదపద్మ యుగళీ చింతామృతాస్వాద సం
ధానుండై మరచెన్ సురారిసుతుడే తద్విశ్వమున్ భూవరా "

అని ప్రహ్లాదుడి వంటి మహాభక్తుణ్ణి వర్ణించడానికి పోతన వంటి మహాభక్తుడికే సాధ్యపడింది - ఆ భక్తిభావాన్ని తన మనసులో సంపూర్ణంగా ఆకళింపు చేసుకొన్నవాడు కనుక అధ్యయనం కోసం ప్రహ్లాదుణ్ణి చండామార్కుల వద్దకు పంపుతూ -

" చదువని వాడజ్ఞుండగు
చదివిన సదసద్వివేక చతురత గల్గున్ "

అంటాడు హిరణ్యకశిపుడు. ఇది నిత్యసత్యం. చదువు వల్ల సంపాదించవలసింది డిగ్రీలు కాదు. మంచి చెడ్డలను విడమర్చే వివేకం. చదువు పూర్తి అయ్యాక గురువుల వద్ద నువ్వేం చదివావన్న తండ్రి ప్రశ్నకు "చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ" అని తడుముకోకుండా సమాధానం చెప్తాడు ప్రహ్లాదుడు. ఆ మర్మమేమిటంటే "చక్రి సర్వోపగతుండు, ఎందెందు వెదకి జూచిన అందందే కలడు" అన్న జ్ఞానం. సమస్త విద్యలకూ సారభూతమైన బ్రహ్మజ్ఞానాన్ని ప్రవచిస్తుందీ పద్యం. నీ వాదానికి బలమేమిటని అడిగితే -

" బలయుతులకు, దుర్బలులకు
బలమెవ్వడు నీకు నాకు బ్రహ్మాదులకున్
బలమెవ్వడు ప్రాణులకును
బలమెవ్వండట్టి విభుడు బలమసురేంద్రా! "

అని సమాధానమిచ్చాడు ఆ బాలుడు. 'బల' శబ్దం ప్రాసస్థానంలో రావడం పద్యానికే, భావానికి కొండంత బలం చేకూర్చింది.

" కానని వాని నూతగొని కాననివాడు
విశిష్ట వస్తువుల్
గానని భంగి కర్మములు గైకొని కొందరు
కర్మబద్ధులై
కానరు విష్ణు; కొందరటు గందు రకించన
వైష్ణవాంఘ్రి సం
స్థాన రజోభిషిక్తులగు సద్వ్రత కర్ములు
దానవేశ్వరా! "

గుడ్డివాడి సాయంతో గుడ్డివాడు లోకాన్ని ఎలా చూడలేడో కర్మబద్ధులైనవారు ఆ కర్మవలన భగవంతుని దర్శించలేరు. కాని భాగవతుని పాదధూళితో పునీతులైన కొందరు మాత్రం విముక్తకర్ములై సాయుజ్యం పొందుతారు. కర్మబద్ధులకు, విముక్తకర్ములకు గల భేదం చక్కగా తెలియపరచిన పద్యమిది. "కానని" అన్న పదాన్ని పదేపదే ప్రయోగించి జీవుల అంధత్వాన్ని, అజ్ఞానాన్ని నొక్కి చూపించాడు పోతన.

" లావొక్కింతయు లేదు ధైర్యము
విలోలంబయ్యె, ప్రాణంబులున్

ఠావుల్ దప్పెను మూర్ఛవచ్చె తనువున్
డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవే తప్ప నితః పరంబెరుగ మన్నింపన్
దగున్ దీనునిన్
రావే ఈశ్వరా! కావవే వరదా!
సంరక్షింపు భద్రాత్మకా!”

ఇంతకు పూర్వం “కలడు కలండనెడు వాడు కలడో లేడో” అని సందేహించినా చివరికి గజేంద్రుడు సందేహాంధకారం నుండి తేరుకొని తనకా దేవదేవుడే శరణ్యమని తేల్చుకున్నాడు. తన స్తుతిని దీనాతిదీనంగా విన్నవించుకున్నాడు. నీవే తప్ప వేరెవ్వరూ నాకు లేరనీ “కావవే వరద” అని ‘S.O.S’ పంపించాడు. ఈ పద్యం చదివినప్పుడు భగవంతుడనే వాడుంటే ఈ దీనాలాపాలకి కరిగి నీరవవలసిందే ననిపిస్తుంది. (అందుచేతనేనేమో ఆ ఆపన్న ప్రసన్నుడు భార్యతో కూడా చెప్పకుండా తరువాతి పద్యంలో తరలి వచ్చాడు!). అయితే కాలక్రమేణా ఈ పద్యం లోక వ్యవహారంలో ఎన్నెన్ని వింత అర్థాలను, అందాలను సంతరించుకుందో చూడండి. నెలాఖరున భార్యామణి చీర కొనమంటే “లావొక్కింతయు లేదు” అని ఖాళీ పర్సు చూపించటం పరిపాటే. ఎండుగ రద్దీలోను రైళ్ళలోను, బస్సుల్లోను నానా అవస్థపడి అత్తవారి ఊరికి చేరిన అల్లుడు - బావమరిదితో “బాబూ! ఈ వూరికి చేరే సరికి ప్రాణం-బులున్ ఠావుల్ దప్పెను మూర్ఛ వచ్చె” అని చమత్కరిస్తాడు. లౌకికావసరాలకు ఎవరికైనా అర్థించవలసివచ్చినా లేక బాగా కాకా పట్టవలసి వచ్చినా ముసిముసి నవ్వులు నవ్వుతూ “నీవే తప్ప నితః పరంబెరుగ” అనడం మనందరికీ అనుభవమే. ఈ మంత్రంతో చాలామంది కట్టుబడటం కూడా కద్దు. ఇకపోతే ఒకానొక సినిమాకవి ఈ పద్యంలో ఆఖరు పాదాన్ని “రావే ప్రేయసి! కావవే సఖియా!, సంరక్షించు ప్రాణేశ్వరీ!”గా మార్చి అతి చాకచక్యంతో పద్యాన్నంతనీ తన కథా సందర్భంలో హాయిగా వాడుకున్నాడు! దొంగతనాలు, దోపిడీలు పెరిగిపోతున్న ఈ రోజుల్లో దేశంలో “LAW ఒక్కింతయు లేదు” అనుకోవడంలో ఆశ్చర్యం ఏముంది?

ఇదే విధంగా వామనావతార కథలోని “ఇంతింతై వటుడింతయై” పద్యం కూడా లోకవ్యవహారంలో అర్థం మార్చుకుంది, ఒక సామాన్యుని అసమాన్య వృద్ధిని దృష్టిలో పెట్టుకొని “వాడికేమండీ! ఇంతింతై వటుడింతయై అన్నట్టు పెరిగిపోతున్నాడు.” అంటారు. అలాగే బాలకృష్ణుడి నోట్లో పదునాలుగు భువనాలు చూసి అవాక్కయిపోయిన యశోదాదేవి ఆశ్చర్యాన్ని వ్యక్తం చేసే “కలయో వైష్ణవ మాయయో” అన్న పద్యపాదం కూడా దైనందిన జీవితంలో విరివిగా ఉపయోగపడుతుంది. పెట్రోలు ధర అమాంతం నాలుగు రూపాయలకు తగ్గిపోయిందనుకోండి. వెంటనే ‘కలయో వైష్ణవ మాయయో’ అన్నమాట తెలుగు నాల్కలపై కదలాడుతుంది. శ్రీకృష్ణుని అస్తమయ వార్త తెలుపుతూ అర్జునుడు ధర్మరాజుతో -

“ మన సారథి మన సచివుడు
మన వియ్యము మన సఖుండు మన బాంధవుడున్
మన విభుడు గురుడు దేవర
మనలను దిగనాడి చనియె మనుజాధీశా!”

అంటాడు. శ్రీకృష్ణుడు అన్నివిధాల వారికి సన్నిహితుడు కదా, ఒక్క చిన్న కందంలో ఎన్ని బంధాలను అల్లాడో కదా పోతన్న అనిపిస్తుంది. అందుకే ఎవరైనా ఆప్తమిత్రుడో, బంధువో, సంఘసేవకుడో పరమపదించినప్పుడు అప్రయత్నంగా ఈ పద్యం జ్ఞాపకం వస్తుంది. ఇలా తన సహజ పాండిత్యంతో పోతన ప్రజాజీవితంలోకి చొచ్చుకొనిపోయి వారి హృదయాలను చూరగొన్నాడు.-

“అను దిన సంతోషణములు
జనిత శ్రమ తాప దుఃఖ సంతోషణముల్
తనయుల సంభాషణములు
జనకులకున్ కర్ణయుగళ సద్భూషణముల్”

- రోజంతా కష్టించి పనిచేసి ‘అస్సు’ ‘ఉస్సు’ అంటూ ఇంటికి వచ్చిన మానవుడికి వచ్చీరాని ముద్దుమాటలతో కొడుకు సుద్దులు చెబుతూ వుంటే ఎంత కర్ణపేయంగా వుంటుందో మనందరికీ అనుభవమే. పోతన స్వయంగా కృషీవలుడు కనుక నేరుగా గ్రామీణ హృదయాన్నించి వెలువడ్డ మాటలివి:

నన్నుగన్న తండ్రి! నా పాలి దైవమ!
నా తపః ఫలంబ! నా కుమార!
నాదు చిన్ని పట్టి! నా కుల దీపిక!
రాగదయ్య భాగ్యరాశి కనుచు!”

- వామనుడిని తల్లి అదితి ముద్దులాడుతోంది పద్యం నిండా తెలుగుతనంతో నిండిన మాతృత్వం జాలువారుతోంది. ఏ తెలుగుతల్లైనా తన కుమారుణ్ణి ఇలాగే ముద్దాడుతుంది. డాక్టర్ నారాయణరెడ్డిగారు అన్నట్లు కన్నకొడుకును కన్నతండ్రి అని పిలవటం తెలుగు భాషకు తెలుగు జాతికి దక్కిన వరం.

అబద్ధం ఆడవలసిన అవసరమొచ్చినప్పుడల్లా "వారిజాక్షులందు వైవాహికములందు" అని తప్పించుకుంటాం. ఇదికూడా మనకు పోతనగారి భిక్షే.

"నల్లనివాడు పద్మనయనంబులవాడు
కృపారసంబు పై
జల్లెడువాడు మౌళిపరిస్ఫురిత
పింఛమువాడు నవ్వురా
జిల్లెడు మోమువాడొకడు చల్వల
మానధనంబు దోచెనే
మల్లియలార! మీ పొదల మాటున
లేడు కదమ్మ చెప్పరే."

- ఎన్నిసార్లు చదువుకున్నా తనివితీరని పద్యం. 'నల్లనివాడు' అన్న అచ్చ తెలుగు సంబోధనయే ఈ పద్యాన్ని మరేమరే చదివింప జేస్తుంది. గోపికా కృష్ణుల సంబంధం పైకి ప్రేమ కలాపంలా కనిపించినా నిజానికి జీవాత్మ-పరమాత్మల అనుబంధం. పై పద్యంలో దాగినవాడు కేవలం గోపాలుడు కాదు. ఆ నల్లనివాడు నీలమేఘశ్యాముడు ఆ పద్మనయనంబులవాడు పుండరీకాక్షుడు. ఆ కృపారసంబు పై జల్లెడువాడు అపార సాగరుడైన శ్రీమన్నారాయణుడు. అతడు దోచినది చెల్వల మానధనం కాదు. వారి వ్యామోహ గుణం. ఒకసారి వ్యామోహం వదిలించుకు పోయాక జీవాత్మ పరమాత్మకోసం అల్లాడిపోతుంది. ఆ పరమాత్మ సమాగమం తప్ప మరేదీ జీవాత్మకు తృప్తి కలిగించలేదు. అందుకే గోపికలు పిచ్చెక్కినట్లు కృష్ణుడికోసం వెదికారు. చెట్లని, పుట్టలని, పొదలని, పక్షులనీ ఆచూకీ అడిగారు. అంతటి వేదాంత రహస్యాన్ని దాచిన భాండాగారమే ఈ పద్యం.

ఇలా ఎన్నో పద్యాలలో చూసిన భక్తి, రక్తి మొదలైనవి ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. శ్రవణం, కీర్తనం, స్మరణం, పాదసేవనం, అర్చనం, వందనం, దాస్యం, సఖ్యం, ఆత్మనివేదన అని భక్తి తొమ్మిది రకాలుగా విభజించబడింది. భాగవతంలో ఈ తొమ్మిది రకాల భక్తిభావాలు విరివిగా మనకు కనపడుతూ ఉంటాయి. మాత్సర్యం నిండిన సమకాలికులు కొందరు పోతనను అగ్రశ్రేణికి చెందిన కవిగా గుర్తించకపోవటం శోచనీయం. ఇందుకు వారు చేసిన నేరం శకట రేఫకు, రేఫకు ప్రాస వేయటమే. అందుకే 'అజాత శత్రువు' అన్నమాట ఎవరికీ వర్తించదనిపిస్తుంది. ఏది ఏమైనా "అత్యంత భక్తి యుక్తానాం నైవ శాస్త్రం నచక్రమం" కాబట్టి ఆ భక్తాగ్రేసరుడి కవిత్వంలో దోషాలెన్నడం అవివేకమే అవుతుంది.

ఆయన కవిత్వం గురించి కరుణశ్రీ చెప్పిన ఈ పద్యం చూడండి.

"ఎండిన మ్రోడులే కిసలయించెనో!
యేకశిలా పురమ్ములో
బండలు పుల్కరించెనో! అపార
ముదమ్మున తెల్గుతల్లికిన్
గుండెలు పొంగిపోయి కనుగొల్కుల
నిండెనో! ఎచ్చెపైరులే
పండెనో! జాలువారిన భవత్
కవితామృత భక్తిధారలన్"

- నిజంగా బండలు పులకరించి, గుండెలు పొంగిపోయి, కనుగొలుకులు నిండిపోయే కవిత్వమే పోతనది! ఇంతటి భక్తకవి తులసీదాసు తప్ప మరెవ్వరూ కనిపించరు. అలాంటి పోతన ఆంధ్రులందరికీ గర్వకారణం. అయితే ఆయనేదో రాశాడు కదాని మనం చదివి "ఓహో" అనుకుంటే చాలదు. ఆ మందార మకరందాన్ని చెక్కు చెదరకుండా ముందు తరాలకు అందించడం మన బాధ్యత. మన చిరంజీవుల నాలుకలపై ఈ మందారాన్ని చిలకరించడం మన కర్తవ్యం. మన పసికందులు భాగవతంలో కొన్ని పద్యాలైనా ముద్దుముద్దుగా వల్లించగలిగిననాడే ఆంధ్ర భాగవతానికి సార్థకత. అప్పుడే పోతనామాత్యుడి తపస్సు ఫలిస్తుంది. ఇదే మనం అంతా ఆ మహామహుడికి అర్పించగలిగిన కర్పూర మంగళ నీరాజనం.




సురేంద్ర - శ్రీనివాస్ - BRONX, NY: మన అమెరికా కార్టూన్స్

# శకునపక్షి



ఆచార్య యస్వీ జోగారావు

రంగనాయకా రాజీవాలోచనా
రామ తెల్ల వారేను మేలుకో
సంగీత లోలుడా సరస
దయాళుడా
సౌందర్య శ్రీరామ మేలుకో
మూడు లోకములు యినిడి
యున్నాబొజ్జా
వాడి యున్నాది మేలుకో

అని సాతాని గాత్రం గడప గడపను గడగడలాడించేస్తోంది. అతగాడి వెంటనే "కోడి కూసేను తెల్లవారెను" అంటూ చెక్క భజన దాసరి కూడా తయారయాడు.

అది ధనుర్మాసం. వెలగంటు పెట్టిన జంగమయ్య ఘంటానాదం, శంఖారావం కూడా వినిపిస్తున్నాయి. ముద్దబంతి పువ్వులాంటి ఆడపిల్లలంతా లేచి మునివాకిళ్లలో కళ్లాపులు చల్లి ముగ్గులు పెడుతున్నారు.

"అంబ పలుకు జగదంబ పలుకు! పంచవన్నెల రామచిలుకా పలుకు" అంటూ ధమరుకం వాయిస్తూ శకునపక్షి ఒక్క ఇంటి ముందు ఆగాడు, "పొద్దు పొడుస్తోంది. నేను పోవాలి తల్లీ! జాలం శాయకు" అంటున్నాడు. ఒక ఇల్లాలు బయటికి వచ్చి "పొద్దుపొడిస్తేనేం కొంపేం మునిగిపోతుంది?" అని ప్రశ్నించింది. "జోస్యం చెప్పడానికి వచ్చినప్పుడు సూర్యుడి మొగం చూడకూడదు" అని పెద్దలన్నారు అన్నాడు. "పోనీ నాకు సూర్యుడు కనిపిస్తాడా?" అందామె.

"నీ సూరీడు వేరులే తల్లీ" అన్నాడు శకునపక్షి.

"నా సూరీడెక్కడున్నాడు ఎప్పుడొస్తాడు" అని అడిగిందామె. ఇరుగు పొరుగుల ముగ్గులు పెడుతున్న ముద్ద బంతి పువ్వులు నవ్వుతున్నాయి. "చెబుతాను చెబుతాను ఒక పట్టుగుడ్డపాత ఇలా పారెయ్యనమ్మా" అన్నాడు శకునపక్షి. ఆవిడ లోపలికెళ్ళి ఒక బరంపురం పాత్తి ధావళి తెచ్చి ఇచ్చింది. "తూర్పుకేసి వెళ్ళాడు, పడమటికి తిరిగాడు, దారిలో వున్నాడు దాపులో వున్నాడు. సంకురేతిరికి నీ కాపురం సల్లగుండాల" అని వెళ్ళిపోయాడు శకునపక్షి.

ముగ్గులు పెట్టేశాక ఆడపిల్లలందరూ ఇంకా ఏదో పని వున్నట్టు ధవళవారి అరుగుమీదికి చేరుకున్నారు. గుమ్మకరిగా కూర్చున్నారు. ఆ శకునపక్షిగాడు చెప్పిందేమిటంటే ఏమిటని అనుకుంటున్నారు. అందులో ఒక ఆరిందా కాంతమ్మగారి కథంతా ఇలా చెప్పింది. "అసలు చంద్రమ్మతోనే పెళ్లి కావలసింది సూర్యంగారికి. కాంతమ్మతో అయింది. సూర్యంగారి సంసారంలో ప్రారంభమయ్యాయి చిటపటలు. మరీ చవటాయగాకపోయినా చేతులు రెండూ కలిస్తే కదా చప్పట్లు. ఆ బెడద ఎంతో కాలం సహిస్తూ వచ్చారు సూర్యంగారు. అది అలుసుగా తీసుకొని రోజూ కాల్చుకు తిన సాగింది కాంతమ్మ. నాలుగు రోజుల్లో అది కాస్తా అమాందస్తా అయిపోయింది. ఇక భరించలేకపోయాడు సూర్యంగారు. ఒకనాడు సూర్యంగారు, చంద్రమ్మ కూడబలుక్కుని ఈ వూరి మంచి లేచిపోయారు.

"నీ బాధపడలేక నారాయణమ్మ నే
రంగ మెల్లిపోతానే నారాయణమ్మ
నే రబ్బరెల్లిపోతానే నారాయణమ్మ"

అన్నట్లు సూర్యం, చంద్రమ్మ రబ్బరు (మలేషియా) వెళ్ళిపోయారని వినికిడి. ఇది మా బామ్మ చెప్పిన కథ. ఏడేళ్లయిపోయె.లబోదిబోమంటోంది కాంతమ్మ. పాపం ఏడెనిమిదేళ్ళ కొడుకు విస్సాయ తల్లి ధవరుకి తండ్రి తట్టుకోలేక ఇంటి మంచి వెళ్లిపోవడం వల్ల మనసు పాడు చేసుకున్నాడు. మతి కూడా పోయింది వాడికి మాట పడిపోయింది. తల్లిని రక్కేసి కొట్టినంత పని చేస్తుంటాడు. అందుకూ కాంతమ్మ ఈ వేళ శకునపక్షి నడిగింది సూర్యం గారెప్పుడు వస్తాడని"

"ఎంత అఘాయిత్యం!" అని నోరు నొక్కుకున్నారు పిల్లలంతా.

రంగం నీళ్ళు పడక మరేదైనా ఉద్యోగం చూసుకుందామని సూర్యం చంద్రమ్మను తీసుకొని బొంబాయి వెళ్ళాడు. అక్కడో కంపెనీలో మంచి ఉద్యోగమే దొరికింది. కానీ కొడుక్కి మతిపోయిందని కర్ణాకర్ణిగా విన్నాడు. రాజీనామా చేసి మరో వారం రోజుల్లో వతనుకు చేరుకున్నాడు. చంద్రమ్మను ఒక లాడ్జిలో రహస్యంగా వుంచి ఇంటికి వచ్చాడు. కాంతమ్మ కాళ్ళు కడిగి నెత్తిన నీళ్ళు చల్లుకుంది.

విస్సాయకు సంతోషం పాల పొంగులా వచ్చింది.
ఆ పొంగులో నోరు పెగిలింది.
బావురుమని తండ్రిని కావలించుకున్నాడు.
పెద్ద పండుగ పేరు నిలబెట్టింది.
సంకురాత్రి వెళ్ళిపోయింది.
శివరాత్రి వెళ్ళిపోయింది.
శివరాత్రితో శివ శివా మని పోయింది చలి

లాడ్జిలో వున్న చంద్రమ్మ సంగతి ఎలాగో పసికట్టింది కాంతమ్మ. కాకి మీద, పిచుక మీద తిట్ల పర్వం ప్రారంభమయింది. కాంతమ్మ ధ్వని, శ్లేషలు సహించాడు సూర్యం. కారాలూ మిరియాలు నూరుతోంది. భరించాడు సూర్యం. కచ్చలో కందులు వేపుతోంది. మొగం మీద పేడ నీళ్ళు చల్లుతోంది, సంహించాడు, భరించాడు. ఒకనాడు సూర్యం లాడ్జికి వెళ్ళి వచ్చిన ఆరా తీసింది. ఆ సళంగా కాలవేసిన గరిటెతీసి తలమీద ఫడేల్ మనిపించింది. అయినా తల తడుముకుంటూ కూచున్నాడు.కానీ సల్లెత్తు మాటనలేదు సూర్యం. విస్సాయ లేచాడు. "నువ్వెన్ని చేసినా ఇంక ఈ ఇంటి లోంచి నాన్నగారు పోరు, పోతే నువ్వే పో" అని కసిదీరా అన్నాడు. "నాన్నా దానినే వుండనీ, మనమే పోదాం రా" అని సూర్యం కొడుకును, చంద్రమ్మను తీసుకుని ఎక్కడికో వెళ్ళిపోయాడు.

---

## పొడుపు కథలు

చింపిరి తలకు బంగారు గుడ్లు
అర్ధ్వానమడవిలో గిద్ద పగిలె,
చుక్కలు, చూడబొమ్మలు చూసే వారేగానీ కాసే వారు లేరు
చిన్న పిల్లోడికి పోలీసు ఉజ్జోగం
పువ్వు లేకుండా కాసే కాయ —కె.ఎల్.డి.జి. గురుప్రకాష్

ప్రతి వారికీ వుంటాయి. ఎన్నిసార్లు కొట్టుకున్నా శబ్దమే రాదు.
గుండ్రటి అద్దం, అందమైన రెక్కలు. కాలంతో గిరగిర తిరుగుతుంది.
చిటపట చినుకులు పటపట నేల రాలాయి
చూడటానికి అందమైనది, చూపులతోనే ఆకర్షిస్తుంది. నోరు ఊరిస్తుంది.
— కె.స్వర్ణలత, ఘటికేశ్వర్

'రేగుచెట్టు', 'పిడుగు', 'జింకలు', 'అగ్గిపుల్ల', 'కజ్జికాయ'
కంటిరెప్పలు, గడియారం, కన్నీరు, మామిడిపండు.

## ANSWERS TO THIS MONTH'S 20 QUESTIONS

1. The ocean sunfish(MOLA MOLA) produces upto 300 mil eggs a year, while tooth carp of Florida (JORDENELLA FLORIDAE) produces 20 eggs a year !
2. Many fishes have acquired taste buds on their fins, tails and other odd parts of the body to locate food.
3. In reality, the answer is "no"; like any other two-headed monster, they don't survive long. Artificial breeding has produced as many as 20,000 two headed salmon that were the result of an unfortunate experiment in a Dorset, England hatchery, but the final outcome was bad.(all died).
4. Stone fish (family Synanceidae) living in the waters of Indo-Pacific. The spines contain a neurotoxin. Other stings are not that dangerous : like those of star fish, jelly fish, octopus, string "ray" fish - these produce tremondrous burning sensation of the skin.
5. Cichlids, a group of primarily freshwater tropical fish, which can be grown in aquariums, despite their cannabalistic habits, incubate the eggs in their mouths. They go in and out of mothers' mouths freely for at least one week after they hatch.
6. Some adult flatfish, including flounder, sole, and halibut have eyes on one side of the head, one eye having moved over the top of the head to the other side, as they grow. This is so, for "sea-bottom" dwellers.
7. The catfishes are found all over the world, generally in fresh water rivers, swamps and also in oceans. They have whiskers like cats and serve practically the same purpose; these feelers are called barbels. Barbels have taste buds and are very useful in muddy waters. There are some 2000 species, and some males hatch the eggs in their mouths !
8. There are some 14 species of lampreys that live in the rivers and seas of N.America; some are true parasites - they live on other fishes. They literally suck their hosts till they die. Rarely humans get caught by these river water thugs, but they can be pulled out and eaten !
9. It is true-big fish eat small fish and it is so always, but members of the sunfish family, especially the largemouth bass devours frogs,worms, crayfish, insects birds, and even fellow bass of same size !
10. The Atlantic wolfish and members of similar nature are called the sea as wolves are cunning and very strong in biting - they eat mollusks, mussels crustaceans, and bite thro' wood and nets when caught.
11. Rivers of Brazil, Colombia, Venezuela and Peru.Young ones are transparent
12. 10,000 species in fresh waters and 15,000 plus, in salt waters.
13. By studying annual growth rings, sturgeons in N.America live longest-as much as 82 years; One Koi fish from Japan said to have lived 228 yrs
14. Life-span of goldfish as studied in China is about 40 years.
15. Some varities of kill-fish live an average of 8 months in the wild.
16. Coelacanth,a primitive fish is a grotesque fish with armlike fins !
17. In China alone there are more than 120 recognised forms of goldfishes. The Japanese breed their goldfishes to resemble swimming flowers.
18. Yes ! Alligator gar is one such growing upto 10 feet and 300 lbs.
19. Yes ! Even at such tremondrous pressure they survive, as long as it is not near a very hot water source (volcano). They move very very slowly.
20. Most members of dolphin species (not to be confused with marine mammal of the same name) and some members of blenny suborder fishes are the most beautiful ones and they come in various colors and color combinations - some,seen in acquariums are really specatacular !

##############################################################

ANSWER TO LAST MONTH'S QUESTION OF THE MONTH (APR.'90) "K.V."

Q :Apart from 'close relatives of humans', which animal can get leprosy?
A : Armadillo, in spite of its armour like skin !

## QUESTION OF THE MONTH (JUNE 90)

Q : Name two common, uncapitalised, 7-letter English words that end with "ANSE".

(Answer in next month's issue)

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**(201) 423-4444**

AUTHORIZED AGENT FOR AIR INDIA

FULLY COMPUTERIZED SYSTEM

FRIENDLY & COURTEOUS SERVICE

ASSISTANCE WITH VISAS

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL PLANNING

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call

**Satyam or Shanthi Srikonda, CTCs**

Hours
Mon, Thurs, Fridays: 10 am - 7 pm
Tue, Wednesdays: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents

# SAM & RAJ





**NEW YORK'S NEWEST LANDMARK**

Sam Raj

KING OF OVERSEAS AND DOMESTIC APPLIANCES

SEIKO AND CITIZEN WATCHES - UP TO 50% OFF
•
LARGE SELECTION OF COLOR TV'S
•
STEREO
•
LARGE SELECTION OF HOUSEWARE PRODUCTS
•
MICROWAVE OVENS, MAJOR APPLIANCES, TELEPHONES
•
ALL KINDS OF AUDIO AND VIDEO CASSETTES
•
LARGE SELECTION OF CAMERA, V.C.R.'s & CAM CORDERS
•
CANON COPIERS

(718) 651-6969

(718) 446-1004

Sam and Raj

**The Appliance People**
37-08 74th Street, Jackson Heights, N.Y. 11372
(718) 651-6969 / (718) 651-6971

Open 7 Days A Week ★ ~~14~~ 16 Years of Savings & Service

**Transfer of residence customers should call for special deals on all major appliances and shippings**